నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
బుధవారం 29 జనవరి 2025 పేజీలు 8









## నిబద్ధతతో పనిచేస్తే అభివృద్ధిలో పురోగతి

**జిల్లా అభివృద్ధికి అధికారులంతా చొరవ తీసుకోవాలి**

**స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 లక్ష్యాల సాధనకు చిత్తశుద్ధి అవసరం**

**ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గుంతలు రహిత రహదారులు**

**అమృతధారతో ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు**

**జిల్లా అభివృద్ధి సమీక్షలో ఇన్‌ఛార్జి మంత్రి కొలుసు పార్థసారథి**

బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా జిల్లాను అభివృద్ధి చేయడానికి అధికారులంతా ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల, గృహ నిర్మాణశాఖల మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశం మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. సమావేశానికి వచ్చిన మంత్రులకు జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఘనంగా ఆహ్వానం పలికారు. సమావేశానంతరం ముగ్గురు మంత్రులు డిఆర్సీ సమావేశంపై మీడియాతో మాట్లాడారు. స్వర్ణాంధ్ర ప్రదేశ్-2047 నిర్దేశించిన లక్ష్యాలు సాధించడానికి అధికారులు మరింత చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా ఇంచార్జి మంత్రి తెలిపారు. ప్రభుత్వ ఆలోచనలను ప్రజల వద్దకు తీసుకువెళ్లే బాధ్యత అధికారులపై ఉందన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని, క్షేత్రస్థాయి సిబ్బంది నిబద్ధతతో పనిచేసేలా పర్యవేక్షించాలన్నారు. అప్పుడే పురోగతి సాధించగలమని అధికారుల్లో స్ఫూర్తినింపారు. ప్రజల

మిగతా 8లో




ఉండవల్లిలోని రాష్ట్ర ముఖ్యమంత్రి నివాసంలో నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన పార్లమెంట్ సభ్యులతో మంగళవారం ఏర్పాటు చేసిన పార్లమెంటరీ కమిటీ సమావేశంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, బాపట్ల ఎంపి తెన్నేటి కృష్ణప్రసాద్, తదితర ఎంపిలు పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్లు నిర్మిస్తాం

**హామీల అమలుకు కట్టుబడి ఉన్న కూటమి**

**చీరాలంటే గుర్తుకొచ్చేది చేనేతలే**

**అగ్గిపెట్టిలో చీరను నేచిన ఘనత నేతన్నలది**

**దేవాంగపురిలో 'పల్లె పండుగ'లో ఇన్‌ఛార్జి మంత్రి కొలుసు పార్థసారథి**

చీరాల, మేజర్‌న్యూస్: ఇచ్చిన ప్రతి హామీకి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని గృహ నిర్మాణ శాఖ, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. చీరాల మండలం దేవాంగ పురిలో 'పల్లె పండుగ'లో జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి మంత్రి కొలుసు పార్థసారధి పాల్గొన్నారు. ముందుగా గ్రామంలో ఎంజిఎన్ఆర్ ఇజిఎస్ ద్వారా మంజూరు చేసిన రూ.4.7 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను మంత్రి ప్రారంభించారు. గ్రామంలో ప్రజల సమస్యలను అర్జీల రూపంలో నేరుగా తెలుసుకొన్న మంత్రి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రి మాట్లాడుతూ అగ్గిపెట్టెలో చీరను రూపుదిద్దిన నైపుణ్యం చేనేతలదేనని, అటువంటి చేనేతల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. విద్యా, ఉపాధి, ఉద్యోగ, వ్యవసాయ, వ్యాపార రంగాల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతర శ్రామికుడిలా పని చేస్తున్నారని చెప్పారు. విచ్చలవిడి విధానాలతో గత వైసిపి ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను ఖూనీ చేసిందని, దీంతో నేడు రాష్టానికి ఒక్క రూపాయి అప్పు పుట్టే పరిస్థితే లేదని

మిగతా 3లో

## నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు: డీఎంహెచ్‌వో

**- నగరంలో స్కాన్ సెంటర్లలో ఆకస్మిక తనిఖీ -**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : స్కాన్ సెంటర్ల నిర్వాహకులు నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు హెచ్చరించారు. మంగళవారం నగరంలోని ప్రవేట్ స్కాన్ సెంటర్స్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లాలోని ప్రతి స్కాన్ సెంటర్ విధిగా నిబంధనల ప్రకారం రిజిస్ట్రర్ట్ చేసుకొని ఉండాలని ఆదేశించారు. అట్లు రిజిస్టర్ కాని స్కాన్ సెంటర్లు అనుమతి లేకుండా నడుపుతున్నట్లు అయితే వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ధరఖాస్తులో నమోదు చేసిన డాక్టర్ వివరాలను ప్రతి స్కాన్ రూమ్ బయట డిస్ప్లే చేయాలని, రిజిస్టేషన్ కాబడిన సర్టిఫికెట్ పి.సి.పి.యన్.డి.టి, ఐ.ఇ.సి ఇచ్చట లింగ నిర్ధారణ చెప్పబడదు అను వివరములను స్కాన్ సెంటర్ రిసెప్షన్ నందు స్కాన్ రూమ్ లోపల, స్కాన్ రూమ్ బయట ప్రజలందరికి కనపడే విధంగా ప్రదర్శించాలని ఆదేశించారు. ఈ కార్యక్రములో మాస్ మీడియా అధికారి డి. శ్రీనివాసులు పాల్గొన్నారు.




## పాఠశాలలు మూతపడకుండా చూడాలి

**60 మంది విద్యార్థులుంటే ఆదర్శ పాఠశాలగా మార్చండి**

**జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశాలు**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రతీ గ్రామ పంచా యితీలో ప్రైమరీ పాఠశాలల్లో 60 మంది విద్యార్థుల నమోదు ఉంటే ఆ పాఠశాలను ఆదర్శ పాఠశాలగా మార్చాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా సూచించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో జరిగిన మండల విద్యాధికారుల సమీక్ష సమావేశంలో పలు సూచనలు చేశారు. పాఠశాలల పునర్నిర్మాణ ప్రక్రియ ఎలా జరుగుతుందో సమీక్ష చేశారు. గతంలో ఉన్న జీవో 117ను ఉపసంహరిస్తూ జారీ చేసిన మెమో ప్రకారం ఆ సూచనలు తప్పకుండా పాటిస్తూ డెస్క్ వర్క్ పూర్తి చేయాలని సూచించారు. ఏ పాఠశాల మూత పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రాథమికోన్నత పాఠశాలల్లో 6,7,8 తరగతుల విద్యార్థులను సమీప ఉన్నత పాఠశాలలకు బదిలీ చేయునప్పుడు రవాణా భత్యం వారికి మంజూరు చేయాలని సూచించారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ఎంఈవోలు చేసే డెస్క్‌వర్క్‌ను క్షుణ్ణంగా పరిశీలించి ధృవీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఏ.కిరణ్‌కుమార్, డిప్యూటీ డిఈవోలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ఎంఈవోలు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు దుస్తులు, నిత్యావసర వస్తువులు పంపిణీ



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నిజాంపట్నం హార్బర్ లో ఈనెల 26వ తేదీ ఆదివారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదం లో నాయుడు గోపి కి చెందిన ఫైబర్ బోట్ కళాసులకు కాలిపోయిన గృహంలో అద్దెకు ఉండి అందులో 1 లక్ష 30 వేలు రూపాయలు కలిగిన బోటు ఇంజన్ మరియు విలువైన వలలు సామాగ్రి పూర్తిగా కాలిపోవటంతో కట్టు బట్టలతో ఉన్న నిరాసులకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మరియు టిడిపి నాయకుడు అనగాని శివప్రసాద్ ఆదేశాల మేరకు నిజాంపట్నం టిడిపి నాయకుడు మరియు జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య ఆధ్వర్యంలో ఆయన స్వగృహంలో మంగళ వారం కళాసులకు దుస్తులు, నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పీతా సాయిబాబా, లంకే మీరయ్య, నాయుడు గోపి, నర్రా వెంకటేశ్వరరావు, గంగరాజు, సునీల్, నర్రా సుందరయ్య, మోహన్ రావు తదితరులు ఉన్నారు.

## ఘనంగా 16 రోజుల పండుగ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం చీలు రోడ్డులో వేంచేసి ఉన్న సమేత పాండురంగ స్వామి వారి దేవాలయ ప్రాంగణంలో భోగి కళ్యాణాన్ని పురస్కరించుకొని మంగళవారం శ్రీకృష్ణ సహిత గోదాదేవి అమ్మవారి 16 రోజుల పండుగని పురస్కరించుకొని ఉదయం గణపతి పూజ, పుణ్యాహవాచన, పంచామృత అభిషేక కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వామి వారి విశేష పూజా కార్యక్రమం, నైవేద్యం, నిరాజనం, మంత్రపుష్పాలు పూజా. కార్యక్రమానికి విచ్చేసినటువంటి భక్తులకు తీర్థ ప్రసాద వినియోగ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఆలయ అర్చకులు రొంపిచర్ల కేశవాచార్యులు తెలియజేశారు. పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## మద్యం షాపులకు దరఖాస్తులు ఆహ్వానం

నగరం, మేజర్‌న్యూస్ : కల్లుగీత కులాలకు రాష్ట్ర ప్రభుత్వం మద్యం షాపుల్లో 10 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించినందున స్థానిక మండల పరిధిలోని గౌడ్ కులస్తులకు ఒక షాపు కేటాయించారని, అర్హులైన జిల్లాకు చెందిన గౌడ్ కులస్తులు టెండరు వేసేందుకు ఫిబ్రవరి 5వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు ఆన్‌లైన్ లేక ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసికోవాలని స్థానిక పొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సిఐ మార్టూరి శ్రీరామ్‌ప్రసాద్ చెప్పారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వున్న గౌడ్ కులస్తులు ఆన్‌లైన్‌లో హచ్‌టిటిపిఎస్://హెచ్‌పిఎఫ్ఎస్‌పిఆర్ఓజెఇసిటిడాట్‌కాంలో గాని, ఆఫ్‌లైన్‌లో స్థానిక ఎక్సైజ్ శాఖ కార్యాలయంలోగాని దరఖాస్తు చేసికోవాలన్నారు. ప్రతి దరఖాస్తుకు నాన్ రిఫండబుల్ రూ.2 లక్షలుగా వుందని, లైసెన్స్ ఫీజు కింద 2024-2025 సంవత్సరానికి రూ.21 లక్షల 66 వేల 667లు, 2025-2026 సంవత్సరానికి రూ.35 లక్షల 75 వేలుగా వుందన్నారు. ఫిబ్రవరి 7వ తేదీన జిల్లా కలెక్టర్ కాంపౌండ్‌లో లాటరీ ఉంటున్నందున ఆసక్తిగలవారు నమోదు చేసికోవాలని, ఏమైనా సందేహాలుంటే 94409 02477, 9490455599లలో సంప్రదించాలని కోరారు.

## పేకాట స్థావరంపై పోలీసులు దాడి



పిట్టల వాని పాలెం,మేజర్‌న్యూస్ : మండలంలోని అల్లూరు గ్రామంలోని వాలు కాలువ మామిడి చెట్లు వద్ద పేకాట ఆడుతున్న జూదరులను చందోలు ఎస్సై సిబ్బందితో కలిసి దాడి చేసి ఏడుగురు ను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద 4500 నగదు రెండు పేక సెట్టులను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరస్తామని తెలిపారు చందోలు ఎస్సై ఆర్ స్వామి శ్రీనివాస్.

# గ్రామ నడిబొడ్డులో డంపింగ్ యార్డ్



చెరుకుపల్లి, మేజర్ న్యూస్: పేరుకు మేజర్ పంచాయతీ, మండల హెడ్ కోటర్ కానీ చెరుకుపల్లి పంచాయతీలో పారిశుద్ధ్యం పడకేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలలో పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టి అధికారులకు ప్రత్యేక ఆదేశాలు ఇచ్చింది. కానీ అధికారులు ఫొటోలకు ఫోజులు ఇచ్చి ఆ ఫొటోలను వ్యాప్ లో డౌన్లోడ్ చేసి తూతూ మంత్రంగా చేతులు దులుపుకుంటున్నారు. 12 వేల జనాభా కలిగిన మేజర్ పంచాయతీ చెరుకుపల్లి గ్రామపంచాయతీ ప్రతి వీధిలో పారిశుద్ధ్యం సమస్య వెంటాడుతుంది. ప్రజలు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు. ఉదాహరణకు గ్రామ నడిబొడ్డున, వందలాది కుటుంబాలు నివాసముండే 11వ వార్డులో ఖాళీ స్థలం డంపింగ్ యార్డ్ గా మారాయి. ఎక్కడ ఎక్కడ నుండు చెత్త చెదారం ఈ ఖాళీ స్థలంలో పడేస్తున్నారు. చెత్త నుండి వచ్చే దుర్వాసనకు చుట్టుపక్కల నివాసం ఉండే ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారు. దానికి తోడు విష సర్పాలు ఇళ్ళలోకి వస్తున్నాయి. చుట్టుపక్కల ప్రజలు ప్రజాప్రతి నిధులకు, అధికారులకు ఎన్నిసార్లు మౌఖికంగా, అర్జీలు ద్వారా తెలియపరిచిన ఉపయోగం లేకుండా పోయింది. ఇప్పటికైనా అధికారులు చెత్తను తొలగించి ఆ స్థలం గల యాజమాన్యాన్ని పిలిపించి స్థలంలో ఏదైనా ఇల్లు నిర్మిం చుకునే విధంగా ఆదేశాలు ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

# రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం కోశాధికారిగా 'చెన్నుపల్లి'



అద్దంకి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంఘం కోశాధికారిగా అద్దంకి పట్టడానికి చెందిన చెన్నుపల్లి శ్రీనివాసాచారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల, జిల్లా స్థాయి సంఘాలలో పనిచేసి ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులుగా పనిచేసిన కాలంలో సంగీయులభివృద్ధి, సంక్షేమానికి సంఘం ద్వారా విరాళాల సేకరించి, విద్య వైద్యానికి అందిస్తూ సంఘీయుల చైతన్య కోసం జిల్లా వ్యాప్తంగా అనేక సమావేశాలు నిర్వహించి రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా నిలిచారు. వీరి సేవలు గుర్తించి విజయవాడలో జరిగిన రాష్ట్రకార్యవర్గ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం రిజిస్టర్ నెం 563/73. మాతృ సంఘానికి రాష్ట్ర కోశాధికారిగా చెన్నుపల్లి శ్రీనివాసాచారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చేవూరి రామస్వామి ( హైకోర్టు అడ్వకేట్), ఫిరంగి చంద్రశేఖర్ ఆచారి, ప్రధాన కార్యదర్శి మంగళవారం ఉత్తర్వులు పంపించినట్లు చెన్నుపల్లి శ్రీనివాసాచారి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విశ్వబ్రాహ్మణలు సంక్షేమ అభివృద్ధి దేయంగా విద్య, వైద్య, ఆరోగ్య, సామాజిక రాజకీయ ఆర్థిక అభివృద్ధి చెందుటకు తన వంతు కృషి చేస్తానని ఈ పదవిని తనకు ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు రామస్వామి, ఫిరంగి చంద్రశేఖరాచారి కి ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.

# పశు వైద్యశిబిరాన్ని సద్వినియోగ పరుచుకోవాలి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: రైతులందరూ గొర్రెలకు, మేకలకు సరైన సమయంలో నట్టల నివారణ మందులను సకాలంలో త్రాగించాలని మరియు శాస్త్రీయ పద్ధతులు పాటించాలని కొత్తపాలెం సర్పంచ్ కుక్కిలిగడ్డ రవి పాడి రైతులకు సూచించారు. మంగళవారం కొత్తపాలెం నక్షత్ర నగర్ లోని శ్రీ సత్య సాయి సేవా సమితి సహకారంతో ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఈ సందర్భంగా సర్పంచ్ రవి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ శాస్త్రీయ పద్ధతులు పాటించాలన్నారు కూచినపూడి పశువైద్యాధికారిని హేమ ప్రియ మాట్లాడుతూ రైతు సోదరులందరూ పడ్డలకు సరైన రీతిలో పెంచాలని పోషకాలు అందేలా సరైన సమయంలో నట్టల నివారణ మందులు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 54 గేదెలకు గర్భకోశక వ్యాధులకు చికిత్సల 500 మేకలు గొర్రెలకు మందులు అందించారు. రైతులకు పున్నయ్య శాస్త్రి 100 జామ మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పెన్షన్ పొందుతున్న వారిని తనిఖీ చేసిన వైద్యబృందం



నగరం, మేజర్‌న్యూస్ : మండలంలోని ధూళిపూడి, చినమట్లపూడి పిహెచ్‌సిల పరిధిలోని గ్రామాల్లో 12 మంది దీర్ఘకాలిక రోగుల పెన్షన్ పొందుతున్న లబ్ధిదారుల గృహాలకు గుంటూరు ప్రభుత్వ వైద్యశాల నుంచి ఆర్థోపెడిక్ డాక్టర్ శైలేంద్ర, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి. క్రీస్తుదాస్‌లు వెళ్ళి వారందరికీ పరీక్షలు నిర్వహించారు. మంగళవారం జిల్లా అధికారులు నగరం (2), కారంకివారిపాలెం (1), అద్దంకివారిపాలెం (1), కొలగానివారిపాలెం (3), అల్లపర్రు (1), ఏలేటిపాలెం (1), పెదమట్లపూడి (1), చినమట్లపూడి (1), పెదపల్లి (1) లబ్ధిదారులను పరీక్షించి వారి వద్ద గల మెడికల్ సర్టిఫికెట్, ఎక్స్‌రే, సదరన్ సర్టిఫికెట్లను పరిశీలించారు. లబ్ధిదారులను భౌతికంగా మాట్లాడించటం, నడిపించటం, కాళ్ళు ముడవటంలాంటివి చేయించారు. పూర్తి నివేదికను రూపొందించి ప్రభుత్వానికి అందజేస్తామని వారు చెప్పారు. కార్యక్రమంలో ధూళిపూడి, చినమట్లపూడి పిహెచ్‌సీల వైద్యాధికారులు ఆర్. జాన్‌ప్రసాద్, ఎస్‌కె నజీలా పర్వీన్, డాక్టర్ టి. తులసిరాజేశ్వరి, మంజూష, ధూళిపూడి సిహెచ్‌ఓ ఎస్. బాబురావు, ఆయా గ్రామాల ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ఆటో బైక్ ఢీకొని ఆరుగురికి గాయాలు





బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం కంకటపాలెం గ్రామ శివారులో ద్విచక్ర వాహనం ఆటో ఢీ కొన్నాయి. ఈ నేపథ్యంలో ద్విచక్ర వాహనదారుడు ద్విచక్ర వాహనం అడుగుతప్పి రోడ్డు పక్కకి పడిపోయి ఉన్నాడు. ఆటోలో ప్రయాణిస్తున్న వారు గమనించి వెళ్లి లేపి దెబ్బలు ఏమైనా తగిలిన అని అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో ద్విచక్ర వాహనదారుడు పంగులూరి హర్షవర్ధన్ నన్ను గుద్దేసి పరామర్శిస్తారా అని కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి గ్రామస్తుల్ని ఘటన స్థలానికి పిలిపించాడని ఆటోలో ప్రయాణిస్తున్న వ్యవసాయ కూలీలు గొడవలెందుకు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేద్దాం అని బయలుదేరుతుండగా ఎక్కడికి మీరు బయలుదేరేది అంటూ రన్నింగ్ లో ఉన్న ఆటోను హ్యాండిల్ గట్టిగా పట్టుకొని తిరగేశాడని ఈ క్రమంలో ఆటోలో ఉన్న 9 మందికి గాను 5 మందికి స్వల్ప గాయాలు కావటం జరిగింది అని ఆటోలో ప్రయాణిస్తున్న వ్యవసాయ కూలీలు తెలిపారు.. విరందరినీ బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించి ప్రథమ చికిత్స అందిస్తున్నారు.ఆటోలో ప్రయాణిస్తున్న వ్యవసాయ కూలీలు శవనం పాపిరెడ్డి, ముచ్చు లక్ష్మి, మెండాల నాగరాజు, బాల కోటేశ్వర రెడ్డి, బాల విజయలక్ష్మి ఉన్నారు. ఆటో, ద్విచక్ర వాహనం బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ద్విచక్ర వాహనదారుడు హర్షవర్ధన్ కు చేతి ఎముక పక్కకు జరిగిందని ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు.

## మోర్ల శ్రీనివాసరావుకు ఎన్టీఆర్ సేవ రత్న ప్రధానం




బాపట్ల, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ మనం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే చక్రవర్తి ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పిట్టలవాని పాలెం గ్రంథాలయ అధికారి డాక్టర్ మోర్ల శ్రీనివాసరావు కి ఎన్టీఆర్ సేవారత్న అవార్డు తో సత్కరించారు. ఈ అవార్డును ది. 27-01-2025 న సోమవారం హైదరాబాదులోని త్యాగరాయ గాన సభ నందు కాకినాడ డిప్యూటీ కలెక్టర్ ఎన్.వి. వి. సత్యనారాయణ, సెంట్రల్ పోలీస్ ఆర్గనైజేషన్ ఎలమంచిలి వెంకటరమణ, తెలంగాణ ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య చేతులు మీదుగా శాలువా, జాతీయ చిహ్నా మకుటం, గజమాలతో అవార్డు అందజేసి ఘనంగా సత్కరించడం జరిగినది.

## ఆదిలక్ష్మికి శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్‌లు



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మంతెన వారి పాలెం ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత ఆదిలక్ష్మి ను శాలువాతో సన్మానించి పూలదండ అందించి శుభాకాంక్షలు తెలియజేసిన కోమలి గ్రామ సర్పంచ్ శ్యామల నాగిరెడ్డి, పోతన కట్ట వారి పాలెం గ్రామ సర్పంచ్ కోటేశ్వరరావు.

## 'కూటమి సూపర్ సిక్స్ అటకెక్కించే ప్రయత్నం



వేమూరు (భట్టిప్రోలు) మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడుస్తున్నా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయలేదని, ఇప్పుడు కొత్తగా నీతి ఆయోగ్ రిపోర్ట్ ప్రజల ముందు పెట్టి సూపర్ సిక్స్ పథకాలను అటకెక్కించే ప్రయత్నం కూటమి ప్రభుత్వం చేస్తుందని బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ చైర్మన్ యార్లగడ్డ గోపి విమర్శించారు. మంగళవారం వేమూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన 'సూపర్ సిక్స్'హామీ లకు చూడ బోతే ఇక శుభం కార్డు పడినట్లే అనివి స్తుందన్నారు. దీనికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిన్నటి ప్రజెంటే షన్ ఇందుకు నిదర్శన మన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నీతి ఆయోగ్ రిపోర్ట్ ముందు పెట్టి సూపర్ సెక్స్ పథకాలకు మంగళం పాడాలని చూస్తున్నారని,ఇది నమ్మి అధికారం కట్టబెట్టిన రాష్ట్ర ప్రజలను ఘోరంగా మోసం చేయడమేనన్నారు. ఇది 50 లక్షల మంది అన్నదాతలను, 80 లక్షల మంది విద్యార్థులను, కోటిన్న ర మంది మహిళలను, 50 లక్షల మంది నిరుద్యోగుల ను మోసగించడమే నని గోపి తెలియజేశారు.ఇది కూటమి ప్రభు త్వానికి సరైన పద్ధతి కాదని రాష్ట్ర ఆర్థిక భారం 'సూపర్ సిక్స్'పథకాల రూపకల్ప న సమయంలో మీకు కనపడలేదా అని ప్రశ్నించారు.





# సమయపాలన పాటించని సచివాలయ సిబ్బంది

**ఖాళీ కుర్చీలతో నాగేళ్లముడుపు సచివాలయ దర్శనం**

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని నాగేళ్లముడుపు గ్రామంలో గ్రామ సచివాలయ సిబ్బంది సమయపాలనకు విధులకు హాజరు కాకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ప్రజల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి, అంతే కాకుండా నాగేళ్లముడుపు పంచాయితీ లో ప్రజా సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నారని ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. గత ప్రభుత్వంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సచివాలయం వ్యవస్థ ను సచివాలయ ఉద్యోగులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ నీరు కారుస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సచివాలయ వ్యవస్థను గాడిన పెట్టే ప్రయత్నం చేస్తున్న నేపథ్యంలో నాగేళ్లముడుపు సచివాలయంలో మంగళవారం ఉదయం 11 గంటల సమయం అయినప్పటికీ ఉద్యోగులు ఒకరు కూడా హాజరు కాలేదు. కాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. వివిధ పనుల నిమిత్తం వచ్చిన ప్రజలు ఏమి మాట్లాడలేక వెనుతిరిగి వెళ్ళారు. ఈ విషయం తర్లుపాడు మండల ఈపిఓఆర్డీ ఆకస్మిక తనిఖీలో సచివాలయ సిబ్బంది వేలకు రావట్లేదని తెలిసింది ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు స్పందించి నిర్లక్ష్యం వహిస్తున్న సచివాలయ సిబ్బంది పై తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



**ఆకస్మిక తనిఖీ చేసిన ఈపిఓఆర్డీ టి.సుకుమార్**

సచివాలయ సందర్శనలో భాగంగా నాగేళ్ళాముడుపు సచివాలయంను సందర్శించగా ఈవోఆర్‌డి సుకుమార్ అక్కడ ఉద్యోగులు ఎవరు లేకపోవడంతో కంగుతిన్నారు. వెంటనే సంబంధిత పంచాయతీ కార్యదర్శికి ఫోన్ చేసి వివరణ అడిగారు. కొందరు సెలవుల్లో ఉన్నారని మరికొందరు ఏవో పనుల నిమిత్తం వెళ్లారని సమాధానం ఇచ్చారు. దీంతో ఈఓఆర్డి ఇంజనీరింగ్ అసిస్టెంట్‌కు ఫోన్ చేసి సచివాలయానికి ఎందుకు రాలేదని మూమెంట్ రిజిస్టర్‌లో రాయకుండా ఏ విధంగా వెళ్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేస్తే ఉద్యోగులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బంది ఎందుకు రాలేదు డ్యూటీకి వివరణ ఇవ్వాలని ఆదేశించారు.

## లారీని ఢీకొన్న బైక్ గాయాలు



మద్దిపాడు, మేజర్ న్యూస్: మోటార్ సైకిల్ లారీని ఢీకొని తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన మంగళవారం గుండ్లాపల్లి ఫ్లైఓవర్‌పై జరిగింది. పోలీసు కథనం మేరకు పంగులూరు మండలం తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన సింగారపు వెంకటేష్ మోటార్ సైకిల్‌ను లారీ వెనుక భాగంలో ఢీకొట్టగా మోటార్ సైకిల్ టైర్ లారీ చక్రాల మధ్య ఇరుక్కొని పోయి లోపలికి రోల్ కాగా సింగవరపు వెంకటేష్ ఎడమ కాలు ఇరుక్కొని పోయి ఉంటాన్ని స్థానికులు గుర్తిం చారు. మద్దిపాడు ఎస్సై శివరామయ్యకు సమాచారం అందించగా హుటాహుటీనా సంఘటన స్థలానికి చేరుకొని మోటార్ సైకిల్‌తో పాటు సింగవరపు సురేష్ ఇరుక్కొని పోయి ఉంటాన్ని గమనించిన ఎస్సై. శివ రామయ్య తన సిబ్బందితో మోటార్ సైకిల్‌ను సురేష్ ను తీయడానికి తీవ్రంగా శ్రమించారు. స్థానికులు పోలీస్ సిబ్బందిని అభినందించారు. మద్దిపాడు ఎస్సై శివ రామయ్య సమయస్ఫూర్తికి ప్రజలు అభినందనలు తెలిపారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్లు నిర్మిస్తాం



**మొదటి పేజీ తరువాయి** చెప్పారు. సమర్థత కలిగిన సీఎం చంద్రబాబు ఆర్థిక మూలాలను చక్కదిద్దుతూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ అమలుకు కట్టుబడి ఉందని, వైసిపి దుష్ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని అన్నారు.

ఎమ్మెల్యే మాల కొండయ్య మాట్లాడుతూ ఓట్లేసి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేందుకు చీరాలను అభివృద్ధి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకటమురళి, బాపట్ల ఎమ్మెల్యే వేగేసేన నరేంద్రవర్మ, గ్రామ నాయకులు సిద్ధి వెంకట బుచ్చేశ్వరరావు, రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులు పాల్గొన్నారు.

# దళితుల భూముల్లోకి రాకుండా అడ్డుకోవడం దుర్మార్గం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : 20 సంవత్సరాల న్యాయపోరాటం చేసి మాదిగ మాన్యాల భూములను కోర్టులో గెలిచి, కోర్టు ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుచున్న, దళితులకు చెందిన సొంత భూముల్లోకి రాకుండా అడ్డుకుంటున్న అగ్ర కులాలపై, చర్యలు తీసుకోవాలని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ డిమాండ్ చేశారు. మంగళవారం కొప్పోలులో మాదిగ మాన్యం భూములలో దళితుడైన పంది శంకర్ రావుకు చెందిన సొంత భూములను, కొప్పోలునకు చెందిన అగ్రకులాల వారు ఆక్రమించి ప్లాట్లు వేశారని, దీనిని 20 ఏళ్ళుగా న్యాయపోరాటం చేసి, సంపూర్ణ హక్కుల పొంది కోర్టు ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకుని, ఆ భూములను కోర్టు ఉత్తర్వులతో అమీనా దళిత రైతులకు అప్పజెప్పబోతున్న తరుణంలో, ఆ భూమిలోకి రాకుండా, అడ్డుకోవటం దుర్మార్గపు చర్య అని అభివర్ణించారు. మాదిగ మాన్యం భూములు మాదిగలకే దక్కాలని, ఇతరులకు ఆ భూములపై ఎలాంటి హక్కు ఉండదని ఆయన తెలియజేశారు. ఒంగోలు తూర్పు కమ్మపాలెంనకు చెందిన పోతినేని నాగేశ్వరరావు, కొప్పోలునకు చెందిన కల్లూరి వెంకటేశ్వర్లు, కొమ్మినేని ప్రభాకర్, కొల్లూరి సందీప్, కల్లూరి ఝాన్సీ, సింగమనేని చంద్రశేఖర్, నల్లమల్లి హరిబాబు, కల్లూరి ఆదిశేషయ్యతో పాటు మరి కొంతమంది, కోర్టు ఉత్తర్వులను తీసుకొని, కోర్టు అమీనా ద్వారా భూముల్లోకి వెళ్లినప్పటికీ కూడా, ఆ భూముల్లోకి రాకుండా బలవంతంగా అడ్డుకోవడం దుర్మార్గపు చర్య అని అన్నారు. కొప్పోలు పరిధిలోని సర్వే నెంబర్ 569 లో 0.78 సెంట్లు, మరియు 569లో 0.10 సెంట్లు విస్తీర్ణంలో 88 సెంట్లు భూమినీ అన్యాక్రాంతం చేస్తున్నారని దళితుడైన పంది శంకరరావుపై దౌర్జన్యం చేసి దాడి చేశారని, వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, కోర్టు తీర్పు వచ్చి, కోర్టు రిజిస్ట్రేషన్ చేసిన భూమికి హక్కుదారుడుకు ఆ భూమిని అందించాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకువెళ్తామని సుజన్ మాదిగ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంక్షేమ పోరాట సమితి నాయకులు సుందర్ సింగ్, రాజు మాదిగ, మందా సుధాకర్, కొలకలూరి విజయ్ కుమార్, రావినూతల జయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ కళాకారులు పద్మ అవార్డులకు అర్హులు కారా...?

**– కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ సైదా –**



ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ప్రకటించిన పద్మ అవార్డులలో ఒక్కటి కూడా మైనార్టీ కళాకారుడి పేరు పంపించకపోవడం, కూటమి ప్రభుత్వం మైనార్టీ పేరును ప్రతిపాదించకపోవడం చాలా బాధాకరమని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ప్రకాశం జిల్లా డిసిసి అధ్యక్షుడు షేక్ సైదా అన్నారు. స్వతంత్ర సమరంలోనూ ఎంతోమంది మైనార్టీలు మన దేశ ప్రజలు స్వేక్షావాయులు పీల్చుకు నేందుకు ప్రాణాలకు తెగించి పోరాడారు.ముస్లింలు తినలేని సేవలుచేశారు. రాష్ట్రంలో ఎంతో మంది మైనార్టీ కళాకారులు న్నారని, వారి కళాసేవులు గుర్తించడంలో ఎందుకు ప్రభుత్వాలు విఫలమవుతున్నాయో ప్రతి మైనార్టీ యువత ఆలోచించు కోవాల్సిన తరుణం అసన్న మైందన్నారు. చిత్రలేఖన, నటన, రచన, రంగస్థల దర్శకత్వం వంటి రంగాలలోని కళాకారులను గుర్తించి పలు ఐఏఎస్ అధికారులు ఇచ్చిన ప్రశంసా పత్రాలకు విలువ లేదా, జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత డాక్టర్. సి.నారాయణ రెడ్డి, సినీ ప్రముఖులు కళాకారుడిని గుర్తించి చేసిన సన్మానాలు,సత్కారాలకు కూటమి ప్రభుత్వం గౌరవించాల్సిన అవసరం లేదా.. అంటూ ఆయన అవార్డుల విషయంలో ప్రభుత్వాన్ని తప్పు పట్టారు. పద్మశ్రీ అవార్డులు ప్రకటించక ముందే సంబంధిత శాఖ రాష్ట్ర అధికారులు ఎందుకు గుర్తించని ఆయన నేరుగా ఘాటుగా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

# సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన పువ్వాడి



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు పంచాయతీలోని జంగాలపల్లి గ్రామం నుండి గంగమ్మ దేవస్థానం వరకు అంతరంగాతంగా ఉన్న రహదారికి సిమెంట్ రోడ్డుగా మార్చేందుకు మంగళవారం తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దారపనేని కొండబాబు, టిడిపి యువ నాయకులు యారవ శ్రీనివాసులు, టిడిపి జిల్లా కార్యదర్శి సయ్యద్ అమీర్ బాబు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), క్లస్టర్ ఇంచార్జ్ గుంటుపల్లి శ్రీనివాసులు, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, దారపనేని మాధవరావు, ఎంపీడీవో సురేష్, ఎపిఓ మల్యాద్రి, పంచాయతీ కార్యదర్శి మనోజ్,యిర్రి కోటిరెడ్డి, బద్దిపూడి మార్కు శేషం మోషే, దేవరకొండ చెన్నకేశవులు, గడ్డం రాజేంద్ర, దండే వెంకటేశ్వర్లు, మక్కా నాగరాజు, చెనికల ప్రభాకర్, తాతపూడి జాన్, తాళ్లూరి సంజీవ్, శ్యామ్, పాములయ్య, లక్ష్మీనారాయణ, శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

# నలుగురు జూదరులు అరెస్ట్



దర్శి, మేజర్‌న్యూస్: పేకాడుతున్న నాలుగురుని సిఐ వై.రామారావు, ఎస్ఐ మురళీ అదుపులోకి తీసుకున్నారు. మండలంలోని జముకులు దిన్నె గ్రామంలో పీకడుతున్నారనే సమాచారం రాగా సిఐ రామారావు, ఎస్ఐ మురళీ రైడ్ చేసి నలుగురుని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 1,02000 రూపాయలును స్వాధీనం చేసుకున్నారు. జూదరులును బుధవారం కోర్టులో హాజరు పరచనున్నట్లు తెలిపారు. ఈ రైడ్‌లో ఎ.ఎస్.ఐ రాంబాబు, సిబ్బంది శంకర్, గురు బాబు, మహేష్, జిలాని పాల్గొన్నారు.

# విశాఖలో రూ.200 కోట్లతో 20 ఎకరాల్లో స్టేడియం

## డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

టంగుటూరు, మేజర్‌న్యూస్: విశాఖలో దివ్యాంగుల కోసం రూ.200 కోట్లతో 20 ఎకరాల్లో స్టేడియం నిర్మిస్తున్నట్లు రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. మంగళవారం నాడు రాష్ట్ర గ్రంధాలయ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, పలువురు విభిన్న ప్రతిభావంతులు వెలగపూడి సచివాయంలో మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి కలిసి 7వ రాష్ట్ర పారా అత్లెటిక్ చాంపియన్ షిప్ 2025 పోటీలకు ఆహ్వానం పలికారు. ఈ సంధర్బంగా మంత్రి వారితో మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది. దివ్యాంగ విద్యార్థులకు



ఉచితంగా ల్యాప్ టాప్‌లు, ఫోన్‌లు, త్రీ వీలర్స్ ఇస్తున్నాం. దివ్యాంగుల పింఛను రూ. 6 వేలకు పెంచాం. మంచానికే పరిమితమైన వారికి నెలకు రూ.15వేలు ఇస్తున్నామన్నారు. దివ్యాంగ విద్యార్థులకు పించను ప్రతినెల వారి ఖాతాల్లో జమ చేస్తున్నామన మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# పనులు నాణ్యతగా చేయాలి: ఎమ్మెల్యే ఉగ్ర

సి.యస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలో నిర్మాణంలో ఉన్న బికెవి జాతీయ రహదారి అదేవిధంగా 167బి జాతీయ రహదారి నిర్మాణ పనులను కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మంగళ వారం పరిశీలించారు. ఈ సందర్భంగా బికెవి, 167బి పనులను పరిశీలించి పనులు నాణ్యతయుతంగా శాశ్వతంగా ఉండేలా నిర్మాణపనులు చేపట్టాలని ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని రహదారి నిర్మాణంలో నివాసగృహాలు, భూములు కోల్పోతున్న వారికి న్యాయం చేయాలని గుత్తేదారులకు సూచించారు. ఈసందర్భంగా మండలంలోని డిజిపేట పంచాయతీ పరిధిలోని కిష్టంనాయునిపల్లె, రేగులచెలక పంచాయతీ పరిధిలోని గణేషునిపల్లె గ్రామాల్లో 167బి జాతీయ రహదారి నిర్మాణంలో తమనివాస గృహాలు కొంతమేర పోతున్నట్లు తిరిగి నిర్మించుకునేందుకు



తగిన ఆర్థికస్థోమత లేనందున కాంట్రాక్టర్లు తమకు నిర్మాణాలు చేసి ఇచ్చేవిధంగా చూడాలని ఆయా గ్రామాల బాధిత ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా నిర్మాణాలు చేపట్టాలని గుత్తేదారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు నాయకులు, గుత్తేదారులు, హైవే రహదారుల సిబ్బంది, ఆయా గ్రామాల ప్రజలు ఉన్నారు.

# కులాల మధ్య చిచ్చుపెడితే మూల్యం తప్పదు: కందుల

పొదిలి మేజర్ న్యూస్: కులాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయం చేయాలనుకోవడం వైసిపి నాయకుల దుర్మార్గపు చర్య అని అందుకు తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుంది అని మంగళవారం జరిగిన విలేకరు సమాజంలో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి నిప్పులు చెరిగారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ఏడు నెలల పూర్తి అవుతుందని ప్రజా రంజక అందిస్తూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా సాగిస్తున్న సీఎం నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు లోకేష్, ముఖ్య నాయకులు పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో పాలన సజావుగా సాగుతుందన్నారు. కొందరు కావాలని కులాల మధ్య చిచ్చు పెట్టాలని, మతాల మధ్య రెచ్చగొట్టాలని విధంగా వైసీపీ నాయకులు చేస్తున్న దుర్మార్గపు ఆలోచ అన్నారు. సల్లూరు గ్రామంలో రెండు సామాజిక వర్గాలకు వేరువేరుగా 40 సంవత్సరాలు మించి స్మశానాలు ఉన్నాయని అప్పటి నుండి ఆచారాల ప్రకారం అంతక్రియలు చేసుకుం టున్నారు అన్నారు. గత ప్రభుత్వంలోనే ఈ స్మశానాల చిచ్చు పెట్టారని బీసీలను అడ్డుపెట్టుకొని కుల రాజకీయాలు చేసి



పబ్బం గడుపుకోవాలని చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. ఎప్పుడు లేనిది సేవా రాజకీ యాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ సంఘటనకు ముందే అధికారులతో మాట్లాడించి అంతక్రియలు సజావుగా జరిపించే విధంగా చర్యలు చేపట్టినప్పటికీ రాజకీయం చేయడం తగదని ఆయన హితోవపలికారు. దీనిపై కొందరు నాయకులు దగ్గర ఉండి శాంతి భద్రత లకు విఘాతం కలగకుండా చూసిన అధికారులను విధుల నుండి తొలగించడం ఎంతవరకు సబబు అని ఆయన ప్రశ్నించాడు. ఇలాంటి సంఘటనలు పునరావ తం కాకుండా చూసుకోవాలని ఆయన కోరారు. సమావే శంలో మండల, పట్టణ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఎస్‌బి పోలీసులు చురుగ్గా పర్యవేక్షించాలి: ఎస్పీ

బాపట్ల మేజర్‌న్యూస్: ముందస్తు సమాచారాన్ని వేగవంతంగా సేకరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి నిఘా విభాగ పోలీస్ సిబ్బందికి తెలిపారు. జనవరి 28 న మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా నిఘా విభాగ పోలీసులతో ఎస్పీ సమీక్షా సమావేశం నిర్వహించారు. నిఘా విభాగంలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది ముందస్తుగా నిగూఢ రహస్య సమాచారం సేకరించ వలసిన విధానం, వ్యవహరించ వలసిన తీరు తదితర విషయాల గురించి సమీక్షించి తగిన సూచనలు, మెళకువలు తెలిపారు.పోలీస్ శాఖ సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు, అసాంఘిక కార్యకలాపాలు కట్టడి చేయడానికి ముందస్తు సమాచారం వేగవంతంగా సేకరించడం కీలకమని ఎస్పీ తెలిపారు. ముందస్తు సమాచారం సేకరించడం వలన ఆదిలోనే నేరాలను అరికట్టి శాంతి భద్రతలను పరిరక్షించవచ్చునన్నారు. నిత్యం ప్రజలతో మమేకమై గతంలో నేరాలకు పాల్పడిన వ్యక్తులు, చెడునడత కలిగిన వ్యక్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలన్నారు. అట్టివారు ఏదైనా నేరానికి పాల్పడే అవకాశం ఉందని గ్రహిస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. గంజాయి వంటి



మాదకద్రవ్యాల అమ్మకం, వినియోగం వంటి వాటి మీద ప్రత్యేకంగా నిఘా ఉంచాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా పేకాట, కోడిపందాలు వంటి ఇతర అసాంఘిక కార్యకలాపాలు గురించిన ముందస్తు సమాచారం ఉన్నతాధికారులకు అందించాలన్నారు. ప్రతి ఒక్కరూ నిబద్ధతతో అంకితభావంతో విధులు నిర్వహించాలన్నారు. కచ్చితత్వంతో కూడిన సమాచారం వేగవంతంగా సేకరించి అందించాలన్నారు. ఎవరైనా విధులలో నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించిన, నిగూఢ రహస్య సమాచారం సేకరించడంలో అలసత్వం వహించిన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఏస్.బి సిఐ నారాయణ, జిల్లా ఏస్.బి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం: ఎమ్మెల్యే ఉగ్ర

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: నియోజకవర్గ పరిధిలో అన్నివర్గాల ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తానని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఉగ్ర కనిగిరి ఆర్డీఓ జి.కేశవర్ధనరెడ్డితో కలిసి హైవే, రెవెన్యూ అధికారులు, హైవే బాధిత రైతులు, నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని మైదుకూరు సింగరాయ కొండ జాతీయ రహదారి అదేవిధంగా బెంగుళూరు కడప విజయవాడ గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి సిఎస్‌పురం, డిటిపల్లె, గుంతచెన్నంపల్లె, డిజిపేట, రేగులచెలక, ఏ.కొత్తపల్లి ఇతర గ్రామాల రెవెన్యూ భూములకు సంభందించి రెవెన్యూ రికార్డులు పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకుని రెవెన్యూ అధికారులు జాతీయ రహదారుల్లో భూములు భాదిత రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 167బి జాతీయ రహదారి, బికెవి గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన ప్రతిరైతుకు ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందించడానికి కృషిచేస్తానని ప్రజాస మస్యల పరిష్కారం తనలక్ష్యమని తెలిపారు. ఈసందర్భంగా రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక పంపించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వపెద్దలతో మాట్లాడతానని ఆర్డీవో,



తహశీల్దార్‌కు సూచించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, ఆర్డీఓ కేశవర్ధనరెడ్డి, తహశీల్దార్ పి.వెంకటేశ్వర్లు, మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మన బోయిన వెంకటేశ్వర్లు(వెంగ య్య),ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, జిల్లా షీప్ సొసైటీ చైర్మన్ తోడేటిగోపి,సర్పంచులు బత్తుల కృష్ణకుమారి రమణయ్య, కామనబోయిన రమణమ్మ వెంకటస్వామి, మద్దిశెట్టి శైలజ నరసింహ,శ్రీరాంపద్మావతి, ముప్పాళ్ల శ్యామల, నాయకులు యన్.సి.మాలకొండయ్య, బొబ్బూరి రమేష్, జి.వెంకటరామరాజు,గోదాసు జయరాములు, పావలి తిరపతయ్య, తులాబందుల చినగురవయ్య,చెరుకుపల్లె వెంకటరెడ్డి, పునుగుపాటి రవికుమార్, ఏ.రామకృష్ణంరాజు,బోయళ్ల నారాయణరెడ్డి, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, జె.లక్ష్మీదేవి,రేనాటి వెంకటేశ్వర్లు, షాన్, రెవెన్యూ సిబ్బంది, హైవే నిర్మాణదారులు, మండల టిడిపి, జనసేన, బిజెపి కూటమి నాయకులు పాల్గొన్నారు.

# శ్రీబగలాముఖి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

పిట్టలవానిపాలెం మేజర్‌న్యూస్: చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ బగలాముఖి అమ్మవారి ఆలయంలో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ దంపతీ సమేతంగా విచ్చేసి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.ఉత్తర ప్రదేశ్ ప్రయాగరాజ్ లో జరుగుతున్న కుంభమేళా సందర్భంగా అక్కడనుండి తెప్పించిన పవిత్ర నది జలములతో 108 కలశములతో శ్రీ అమ్మవారికి ప్రత్యేక కుంభాభిషేకము నిర్వహించారు. అమలాపురం కాకినాడ నుండి విచ్చేసిన వేద పండితులు ఈ





కార్యక్రమాన్ని శాస్త్రవంతంగా జరిపించారు.వచ్చిన భక్తులందరికీ అమ్మవారి తీర్థప్రసాద వినియోగం, అభిషేక జలాలు పంపిణీ చేయడం జరిగిందని ఆలయ కార్యనిర్వాహణాధికారి జి నరసింహమూర్తి తెలిపారు.

# రైతుల కోసం గోకులం షెడ్లు

పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఉపాధి హామీ పథకం ద్వారా రాయితీపై నిర్మించుకున్న గోకులం షెడ్డును మంగళవారం తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పశుగణ అభివృద్ధి కోసం గోకులం షెడ్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మిస్తున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం రాకతో రైతులకు మంచి రోజులు వచ్చాయన్నారు. గోకులం షెడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు యారవ శ్రీనివాసులు, పువ్వాడి



వెంకటేశ్వర్లు (బిల్డర్), తూర్పు కోడిగుడ్లపాడు సర్పంచ్ దారపనేని కొండబాబు, టిడిపి జిల్లా కార్యదర్శి సయ్యద్ అమీర్ బాబు, టిడిపి క్లస్టర్ ఇంచార్జి గుంటుపల్లి శ్రీనివాసులు, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు దారపనేని మాధవరావు, బద్దిపూడి మార్కు, ఎంపీడీవో సురేష్, ఉపాధి హామీ పథకం ఏపీవో మాల్యాద్రి, పంచాయతీ కార్యదర్శి మనోజ్, తాతపూడి జాన్, గడ్డం రాజేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల అభివృద్ధిని మరచిన జగన్: చైర్మన్ మాణిక్యాలరావు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మాదిగల అభివృద్ధికి లిడ్, క్యాప్ లెదర్ పార్కులకు సృష్టికర్తగా మారిన ఘనత ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని ఏపీ లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు అన్నారు. గిద్దలూరు నియోజకవర్గంలో మంగళవారం ఉదయం రాష్ట్ర లిడ్ క్యాప్ చైర్మన్ మాణిక్యాలరావు, స్థానిక శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి రాచర్ల మండలం, యడవల్లి సమీపంలో ఉన్న లిడ్ క్యాప్ లెదర్ పార్కును పరిశీలించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మూతపడ్డ లెదర్ కర్మాగారాన్ని అతి త్వరలో ప్రారంభిస్తామని చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు అన్నారు. మాదిగల పట్ల వివక్షత చూపిస్తూ లెదర్ పార్కుల అభివృద్ధిని గత ప్రభుత్వం మరిచిందన్నారు. లిడ్ క్యాప్ లెదర్ పార్కుల కోసం కేటాయించిత స్థలాలను మాజీ సీఎం జగన్, ప్రభుత్వ కాలనీలకు కేటాయించారన్నారు. ఇటీవల గిద్దలూరు నియోజకవర్గంలోని లెదర్ పార్క్ తరలిపోతుందంటూ వస్తున్న వార్తలు అవాస్తవమని స్థానిక ఎమ్మెల్యే అశోక్ రెడ్డి నియోజకవర్గంలోని మాదిగల అభ్యున్నతికి, వారి సంక్షేమానికి లెదర్ పార్క్ అవసరత ఉందని తెలప టంతో, ఇక్కడ ఉన్నటువంటి లెదర్ పార్క్‌ను ఎక్కడికి తరలించడం లేదని, ఇక్కడే అభివృద్ధి చేసి మాదిగలకు చేదోడుగా ఉంటామని



భరోసానిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లెదర్ పార్కులను కూటమి ప్రభుత్వం ఆధ్వర్య ంలో తిరిగి అభివృద్ధి చేసి మాదిగల అభివృద్ధికి తోడ్పా టు అందిస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే ముత్తు ముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ గిద్దలూరు నియోజ కవర్గంలో 28 వేలకు పైగా మాదిగ సోదరులు ఉన్నా రని, ఇక్కడ ఉన్నటువంటి లెదర్ పార్క్ ను అభివృద్ధి చేయడం వల్ల చాలా మందికి ఉపాధి కలుగుతుందని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన వెంటనే లిడ్ క్యాబ్ కు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇక్కడ రోడ్డు మార్గం ఏర్పాటు చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి వారి దృష్టికి తెలియచేయగానే రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌కి ఆదేశాలివ్వటంతో, జిల్లా కలెక్టర్ రోడ్డు నిర్మాణానికి ఎన్ఆర్‌జియస్ ద్వారా రూ.70 లక్షలు నిధులు మంజూరు చేశారన్నారు.

# డిఆర్సీకి పక్కా సమాచారంతో రావాలి

## ప్రజాప్రతినిధులు ప్రస్తావించిన సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

## జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజా పతినిధులు ప్రస్తావించిన సమస్యలకు సత్వర పరిష్కారం చూపడంతో పాటు అందుకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని తనకు నివేదించాలని కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. వచ్చే నెలలో డిఆర్‌సి సమావేశం ఉన్న నేపథ్యంలో మంగళవారం జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణతో కలిసి అన్ని శాఖల ఉన్నతాధికారులతో ప్రకాశం భవనంలో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. గత నవంబరులో జరిగిన డి.ఆర్.సీ సమావేశంలో ప్రజాప్రతినిధులు ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి తీసుకున్న చర్యలపై ఈ సందర్భంగా ఆమె ఆరా తీశారు. దీనితో పాటు వచ్చే సమావేశానికి అన్ని శాఖల ఉన్నతాధికారులు పూర్తిస్థాయి సమాచారంతో సన్నద్ధం కావాలని ఆదేశించారు. దీని కోసం ఇప్పటి నుంచే క్షేత్రస్థాయి సిబ్బందితో సమీక్ష సమావేశాలు నిర్వహించి సమగ్ర సమాచారం అందుబాటులో ఉంచాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ బి.చిన ఓబులేసు, సీ.పీ.వో వెంకటేశ్వర్లు, అన్ని శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మహిళ కడుపులో 15 కిలోల భారీ కణితి తొలగింపు

## మీడియాతో కిమ్స్ హాస్పటిల్ వైద్య బృందం వెల్లడి






ఒంగోలు, మేజర్‌న్యూస్ : మహిళ కడుపులో నుండి 15కేజీ అతి పెద్ద కణితిను ఆపరేషన్ ద్వారా తొలగించినట్లు కిమ్స్ హస్పిటల్ వైద్యులు తెలిపారు. మంగళవారం హాస్పటిల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పూర్తి వివరాలను తెలియజేశారు. 40 సంవత్సరాల వయస్సు గల మహిళ వారం రోజుల నుండి పసర వాంతులు, కడుపు నొప్పి, పొట్ట ఉబ్బరంతో బాధ పడుతూ కిమ్స్ హాస్పిటల్ నందు గ్యాస్ట్రో, లాప్రోస్కోపీ సర్జన్ డా కార్తీక్ బాబు, గైనకాలజిస్ట్ డా సుజనిని సంప్రదించారు. ఆమెకి వైద్య పరీక్షలు నిర్వహించి ఆమె కడుపులో పెద్ద కణితి ఉందని, ఆ కణితి ప్రేగులపై ఒత్తిడి చేయడం వలన పసరవాంతులు అవుతున్నాయని నిర్ధారించారు. డా. సుజని, డా కార్తీక్ బాబు, డా. ఇమ్రాన్, డా. రామకృష్ణ, డా. అనూషల వైద్య బృందం ఆమెకు విజయవంతంగా శస్త్ర చికిత్స నిర్వహించి ఆ కణితిని తొలగించారు.

కణితి చాలా క్లిష్టమైన అవయవాలు అయిన అండాశయం, ప్రేగులు, గర్భసంచి పెద్దనరాలు గట్టిగా ఆనుకొని ఉందని డాక్టర్స్ తెలిపారు. ఇంతటి భారీ పరిమాణం గల కణితిని అండాశయం నుండి తొలగించడం చాలా అరుదు క్లిష్ట తరమని కిమ్స్ హాస్పిటల్స్, ఒంగోలు మెడికల్ డైరెక్టర్ డా శ్రీహరి రెడ్డి తెలిపారు. ఇలాంటి అరుదైన వైద్యసేవలు అందించడంలో కిమ్స్ హాస్పిటల్స్ ఎప్పుడూ ముందు ఉంటాయని ఇ.డి గిరినాయుడు తెలిపారు. కిమ్స్ హాస్పటల్స్ సి.ఓ.ఓ అంకిరెడ్డి సర్జరీని విజయ వంతం చేసిన వైద్య బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.





# ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికే 'మన ఊరు - మన ఎమ్మెల్యే'

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని 7, 8వ వార్డులలో "మన ఊరు- మన ఎమ్మెల్యే" కార్యక్రమాన్ని శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో కలియ తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ముఖ్యంగా 7,8 వార్డులలో అర్హులకు వితంతు పెన్షన్లు రావడం లేదని కొందరు తన దృష్టికి తీసుకు వచ్చారని త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం చూపిస్తామని అన్నారు. సాగర్ నీటి పైప్ లైన్లు లీకేజీలు అధికంగా ఉన్నాయని తన దృష్టికి మహిళలు తీసుకువచ్చారన్నారు. అక్కడక్కడ మురుగు కాలువలు అపరిశుభ్రంగా ఉన్నాయిఅని అన్నారు. అక్కడక్కడ రోడ్లు అసంపూర్ణంగా ఉన్నాయి అన్నారు. ఈ సమస్యలను రెండు మూడు రోజుల్లో పరిష్కరిస్తామని అధికారులు తక్షణమే స్పందించి రెండు మూడు రోజుల్లో ఈ సమస్య పరిష్కరించాలని అప్పటికప్పుడే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలు కొత్త పెన్షన్లకు కొత్త రేషన్ కార్డులు కావాలని శాసనసభ్యులు వారి దృష్టికి తీసుకువచ్చారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రికి జాగ్రత్తలు తీసుకోవాలి

## పార్టీ నాయకులు, అధికారుల సమీక్షలో ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: యర్రగొండ పాలెం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి ఎరిక్షన్ బాబు దోర్నాల పట్టణంలో మండల నాయకులతో, అధికారులతో సమీక్ష ఏర్పాటు చేశారు. శివరాత్రి సందర్భంగా వచ్చే భక్తులకి ఎటువంటి ఆటంకాలు ఇబ్బందులు జరగకుండా చూసుకోవాలని ట్రాఫిక్ విషయాలు, నల్లమల ఘాట్ రోడ్డులలో కాలినడకన భక్తులకు వాహనాలలో రాకపోకలకు ఎటువంటి అంతరాయం కలుగకూడదని, అదేవిధంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహ ఆవిష్కరణకి త్వరలో నాంది పలుకుతాం అంటూ ప్రజలకి తెలియజేశారు. అధికారులు అందరితో సమీక్ష సమావేశం నిర్వహించి మహాశివరాత్రికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భక్తులకు సౌకర్యాలు, త్రాగునీటి సమస్య అన్ని విషయాలు మాట్లాడతామని తెలియజేశారు. దోర్నాల ఎస్సై మహేష్, తెలుగుదేశం మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జునరెడ్డి, జనసేనకన్వీనర్ కేతి వెంకటమురళి, టి.ఎన్.టి. యు.సి రాష్ట్ర ప్రధానకార్యదర్శి బట్టు సుధాకర్‌రెడ్డి, జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు ఎస్‌కే మాబు, తెలుగుదేశం నాయకులు అమ్మిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి,ఈదర మల్లయ్య, దొడ్డ శేషాద్రి, చంటి, శివారెడ్డి, ఎస్.కె మంజూరు, తంగిరాల చెన్నారెడ్డి, తాతిరెడ్డి, కటికల దానం, మౌలాలి, డీకే రఫీ, పటాన్ ఖాన్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యలపై ఎమ్మెల్యేకు గ్రామస్తుల వినతి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: అపరిష్కృతంగా ఉన్న తమ గ్రామసమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డిని మండలంలోని గుంతచెన్నంపల్లె గ్రామానికి చెందిన పలువురు నాయకులు గ్రామస్థులు కోరారు. మంగళవారం గుంతచెన్నంపల్లె గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు తమగ్రామంలో ప్రభుత్వభూమిని కొందరు అక్రమించుకుని నకిలీ పట్టాలు సృష్టించారని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా స్పందన లేదని అంతేకాకుండా సిఎస్ పురంలో జరిగిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ప్రభుత్వభూమి అటవీభూమి హద్దులపై ఫిర్యాదు చేసినా పరిష్కారం లేదని గ్రామానికి చెందిన నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చి వెంటనే పరిశీలించి భూసమస్యలను పరిష్కరించేలా చూడాలని కోరారు. అదేవిధంగా 2018లో తెలుగుదేశం ప్రభుత్వం మంజూరు చేసిన రేగులచెలక నుండి గుంతచెన్నంపల్లె తారురోడ్డును తిరిగి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను నాయకులు కోరారు. ఈ సందర్భంగా పలువురు తమతమ సమస్యలను వివరించారు. ఈసందర్భంగా గ్రామానికి సంభందించి అన్ని సమస్యలను పరిష్కరిస్తానని నాయకులు గ్రామస్థులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఎమ్మెల్యే ఉగ్ర వెంట మండల టీడీపీ అధ్యక్షుడు బి.వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, నాయకులు ఎన్.సి. మాలకొండయ్య, బోయళ్ల నారాయణరెడ్డి, బొబ్బూరి రమేష్, చెరుకుపల్లె వెంకటరెడ్డి, తోట శ్రీరాములు, వెంకటేశ్వర్లు, కె.ప్రసాద్, తిరపతయ్య, శ్రీను, బాబు, స్థానికులు ఉన్నారు.

# బిజెపి జిల్లా అధ్యక్షుడు శెగ్గంను కలసిన వెంకటసత్యం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఇటీవల బిజెపి జిల్లానూతన అధ్యక్షుడుగా భాద్యతలు స్వీకరించిన శెగ్గంశ్రీనివాసులును మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్ల వెంకటసత్యం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. మంగళవారం కనిగిరి పర్యటనకు వచ్చిన బిజెపి జిల్లా అధ్యక్షుడును బిజెపి కనిగిరి నియోజకవర్గ కన్వీనర్ కొండిశెట్టివెంకటరమణయ్యతో కలిసిన ఇండ్ల వెంకటసత్యం, పాశం రామకృష్ణలు శాలువాతో శెగ్గం శ్రీనివాసులును సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో బిజెపి అభివృద్ధికి చేస్తున్న కృషిని కార్యక్రమాల నిర్వాహణ సభ్యత్వ నమోదు తదితర అంశాలను వివరించారు. ఇండ్ల వెంకటసత్యం, వెంట పాశం రామకృష్ణ, పలువురు మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్, మున్సిపల్ అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తాం



## మంత్రి నారాయణను కలసిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

దర్శి, మేజర్‌న్యూస్: నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అమరావతిలో ఆంధ్ర ప్రదేశ్ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి పొంగూరు నారాయణ నితన ఛాంబర్‌లో కలిశారు. దర్శి నియోజకవర్గ అభివృద్ధి పైన, దర్శిలో నిలిచి పోయిన అన్న క్యాంటిన్ సమస్యలు మంత్రికి డాక్టర్ లక్ష్మి తెలియచేశారు. స్పందించిన మంత్రి నారాయణ దర్శి మున్సిపాలిటీకి కొంత నిధులు మంజూరు చేస్తాను అని హామీ ఇచ్చారు. అలాగే అన్నా క్యాంటిన్ కూడ త్వరలో ప్రారంభించుటకు తగు చర్య లు తీసుకుంటానని మంత్రి నారాయణ హామీ ఇచ్చారు. మంత్రికి డాక్టర్ లక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి ఒక్కరికి హెల్మెట్ తప్పనిసరి: ఎస్ఐ

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హాజీపురం క్రాస్ రోడ్ వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను నమోదు చేసిన ఎస్ఐ కె.మాధవరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టు వీలర్ బైక్ పై వెళ్లేవారు ఇద్దరు హెల్మెట్ ధరించాలని వాహనదారులకు అవగాహన సమావేశం నిర్వహించారు. అనంతర హనుమంతుని పాడు వేములుపాడు, హాజిపురం క్రాస్ రోడ్ నగదు ఫ్లెక్సీలను ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో వాహనదారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత పశువైద్య శిబిరం



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండలంలోని మర్రివేముల గ్రామంలో మంగళవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఉచిత పశు వైద్య శిబిరంలో గొర్రెలకు, మేకలకు, గేదెలకు, దూడలకు, నట్టల నివారణ మందులు, సాధారణ పరీక్షలు చేసి గేదెలకు సూడి పరీక్షలు నిర్వహించామని పశువుల వైద్యుడు నాగులు మీరా తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశువులకు ఉచితంగా మందులు సరఫరా చేసిందని, రైతులకు పశువుల ఆరోగ్యంపై తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సహాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పద్మవిభూషణ్ డాక్టర్ డి.నాగేశ్వర్‌రెడ్డికి డాక్టర్ ఏలూరి అభినందనలు

మార్కాపురం, మేజర్‌న్యూస్: పద్మవిభూషణ్ డాక్టర్ డి. నాగేశ్వర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ ఏలూ రి అభినందనలు తెలిపారు. వైద్యరంగంలో విశేష సేవ లు అందించిన డాక్టర్ డి. నాగేశ్వర్‌రెడ్డికి పద్మవి భూషణ్ పురస్కారం లభించడం యావత్ తెలుగు ప్రజల కు గర్వకారణం అని ఆంధ్రప్రదేశ్ బీజేపీ నాయకుడు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అన్నారు. డాక్టర్ నాగేశ్వ ర్‌రెడ్డికి పద్మవిభూషణ్ పురస్కారం లభించిన సందర్భ ంగా హైదరాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రిలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు ఏలూరి. మంచి హస్తవాసి ఉన్న వైద్యుడిగా పేరొందిన నాగేశ్వర్‌రెడ్డికి ఈ గౌరవం దక్కినందుకు ఎంతో ఆనం దంగా ఉందని ఈ సందర్భంగా వారికి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అన్నారు. ప్రజల ఆరోగ్యం, శ్రేయస్సుకు తోడ్పడటానికి నాగేశ్వర్ రెడ్డి మరింతగా కృషి చెయ్యాలని తాను కోరుకుంటున్నానని ఏలూరి రామచంద్రారెడ్డి ఈ సందర్భంగా తన అభిప్రాయం వ్యక్తం చేశారు.

## కామేపల్లిలో ఎస్ఎస్‌సి స్టడీ మెటీరియల్ పంపిణీ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కామేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎల్.అనురాధ, ఎస్‌టిఓ జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎన్.కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎస్ఎస్‌సి స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఎస్‌సి స్టడీ మెటీరియల్ రూపకల్పన బాగుందని ఈ మెటీరియల్ ఉపయోగించుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. వినియోగించు కుని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఈ సందర్భంగా కోరారు.

## 20 సూత్రాల కమిటీ ఛైర్మన్ లంకా దినకర్‌ను కలసిన బీజేపీ నాయకులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ శంకర్ ఆధ్వర్యంలో ఇరవై సూత్రాల కమిటీ ఛైర్మన్ లంకా దినకర్‌ను నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధుతో కలసి నంద్యాల రైల్వే స్టేషన్‌లో రిసీవ్ చేసుకొని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రకా శం జిల్లా ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ, జిల్లా ఏస్‌సి మోర్చ ప్రధాన కార్యదర్శి మట్టేమల్ల పుల్లయ్య పాల్గొనడం జరిగింది.

# మొక్కుబడిగా మండల సర్వసభ్య సమావేశం



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండల సర్వసభ్య సమావేశం మంగళవారం మొక్కుబడిగా కొనసాగింది. ఈ సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కందుల వెంకటయ్య అధ్యక్షతన జరిగింది. సమావేశంలో అధికారులు, ప్రతినిధులు కేవలం కొద్ది మంది మాత్రమే హాజరు కావడంతో కార్యాలయం ఖాళీ కుర్చీలతో దర్శన మిచ్చింది. మండలంలో రేషన్ బియ్యం మాఫియా ఆగడా లు హద్దు మీరాయని ఎంపీటీసీ సభ్యులు మేడికొండ రాధాకృష్ణ అడిగారు. అయితే ఈ సమావేశానికి పౌర సరఫరాలకు సంబంధించి ఒక్కరు కూడా హాజరు కాలేదు. మళ్లపాలెం ఎంపీటీసీ సభ్యుడు లింగంగుంట్ల రాములు మాట్లాడుతూ మూడు నెలలకు ఒకసారి జరిగే ఈ సర్వసభ్య సమావేశంలో ప్రజల సమస్యలు చెప్పుకోవాడానికి అధికారులు రాకపోతే గోడలకి తమ సమస్యలను చెప్పుకొని పోవాల అని అన్నారు. అనంతరం పలు శాఖల అధికారులు ప్రగతి నివేదిక చదివి విని పించారు. సమావేశానికి హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకుంటానని ఎంపీడీవో వసంతరావు నాయక్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు టౌన్ ఆటో వర్కర్స్ యూనియన్ సమావేశం స్థానిక సిఐటియు కార్యాలయం నందు ఎస్.కె.రఫీ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రఫీ మాట్లాడుతూ ఆటో కార్మికులు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆటో కార్మికులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి కార్మికులకు అందరికీ గుర్తింపు కార్డులు ప్రమాద బీమా ఈఎస్ఐ వంటి సౌకర్యాలు కల్పించాలని అన్నారు. సిఐటియు నాయకులు టీ.ఆవులయ్య మాట్లాడుతూ వ్యవసాయం దెబ్బతిన్న తర్వాత గ్రామీణ ప్రాంతాలలో ఉన్న యువత ఉద్యోగం లేకపోవడంతో ఎక్కువమంది యువత ఆటో డ్రైవర్లు గా జీవనం సాగిస్తున్నారని రవాణా రంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. వేలకోట్ల రూపాయలు రవాణా రంగంపై ప్రభుత్వానికి వివిధ రూపాలలో పన్నులు పోతున్న కార్మికులను ఆదుకునేందుకు ఒక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయక పోవడం శోచనీయమని అన్నారు. పెట్రోల్, డీజిల్ జీఎస్టీలో కలపడంతో అది తక్కువ ధరకే పెట్రోల్ డీజిల్ అందించవచ్చని అన్నారు. రాబోయే రోజులలో ఆటో కార్మికులను ఐక్యం చేసి వారి సమస్యలపై ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. సమావేశంలో ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు కె.హుస్సేను, జి.రాజు, బి.శివ, బి.పాములేటి, ఎస్కే ఖాదర్ వలి తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న ఎన్‌సిసి విద్యార్థులకు అభినందనలు



రేపల్లే, మేజర్‌న్యూస్: రిపబ్లిక్ డే పురస్కరించుకొని రాష్ట్రస్థాయిలో కవాతులో పాల్గొన్న స్థానిక ఏబీఆర్ కళాశాల విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి సి రవిచంద్ర కుమార్ మంగళవారం అభినందించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ స్థానిక శ్రీ ఏ బి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రేపల్లె, ఎన్ సీ సీ విభాగం తరుపున ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర గణతంత్ర దినోత్సవ కావాతులో పాల్గొనిన విద్యార్థులను ప్రిన్సిపాల్ డాక్టర్ టీ.సీ. రవి చంద్ర కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందిన సభలో ఎన్ సి సీ కేర్ టేకర్ కే. బాలాగురవయ్య, మాట్లాడుతూ తృతీయ సంవత్సర బిఎస్సీ విద్యార్థిని ఎమ్ సుప్రియ, ద్వితీయ సంవత్సర బిఏ విద్యార్థిని పి. గాయత్రీ, ద్వితీయ సంవత్సర బీకామ్ విద్యార్థి బి నాగరాజు రిపబ్లిక్ డే కి సంబందించిన వివిధ అంశాలలో తర్ఫీదు పొంది శిక్షణా నిమిత్తం విజయవాడ పరేడ్ గ్రౌండ్ కి వెళ్లి తదుపరి, 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఎంపిక అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 22 ఆంధ్రా బెటాలియన్ పిఐ స్టాఫ్, రామ్ రాజు, అనంత సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ రహదారి భద్రత వారోత్సవాలు



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా మంగళవారం స్థానిక యార్లగడ్డ అన్నపూర్ణమ్మ ప్రభుత్వ మహిళా కళాశాల నందు విద్యార్థినిలకు రహదరి భద్రతపై అవగహన సదస్సు జరిగింది. డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ టి.కె. పరందామ రెడ్డి అధ్యక్షన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ యువత ఎక్కువగా ఆక్సిడెంట్స్‌కి గురి అవుతున్నారని, రోడ్ రూల్స్ పాటించకపోవడమే దీనికి కారణమని అన్నారు. విద్యార్థి దశ నుంచే రహదారి భద్రతపై అవగాహన పెంపొందించుకోవలసిన అవసరం ఉందన్నారు. చీరాల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి.రామ కృష్ణా రెడ్డి మాట్లాడుతు టు వీలర్ నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకోవాలని, 4 వీలర్ నడిపేవారు సీట్ బెల్ట్ ధరించాలని, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవ్ చెయ్యడం అత్యంత ప్రమాదకరమని విద్యార్థులకు వివరించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్ట విరుద్ధమని అయన తెలిపారు. ఎన్.జి.ఓ రాజా సల్మాన్ వీడియో ప్రదర్శన ద్వారా ప్రమాదాలు జరగడానికి కారణాలను మరియు హెల్మెట్ ధరించడం వలన ఉపయోగాన్ని విద్యార్థులకు వివరించారు.ఈ సదస్సు లో కళాశాల వైస్ ప్రిన్సిపల్ జి.పి.నీలా కుమారి, కళాశాల సిబ్బంది, అధిక సంఖ్యలో విద్యార్థినిలు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# ఘనంగా పాలకుర్తి సీతారామయ్య 31వ వర్ధంతి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ప్రముఖ వ్యాపార వేత్త చేనేత, నూలు వ్యాపారంలో ప్రసిద్ధి గాంచి వ్యాపార పాత్ర పోషించి ఎంతో మంది నేతన్నలకు ఉపాధి అవకాశాలు కల్పించిన సీతారామయ్య ఆదర్శ ప్రాయుడని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం అధ్యక్షులు తూను గుంట్ల సాయిబాబా అన్నారు.స్థానిక శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం వద్ద మంగళవారం పాలకుర్తి సీతారామయ్య 31 వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సంద ర్భంగా జరిగిన సభకు సీతారామయ్య కుమార్తె మానేపల్లి లక్ష్మీ సరోజిని అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సాయిబాబా మాట్లాడుతూ సీతారామయ్య పేరు గ్రామంలోనే గాక మండల వ్యాప్తంగా నిలిచేలా ఆయన అల్లుడు ప్రముఖ ఆడిటర్ స్వర్గీయ మానేపల్లి నరసింహారావు, కుమార్తె లక్ష్మీసరోజినిల సౌజన్యంతో పేదలకు అన్నదానం, విద్యార్థులకు స్టేషనరీ అందించటం జరిగిందన్నారు. ఈ కార్యక్ర మంలో పాలకుర్తి రాము, చుండూరు మోహనరావు,ఎం మహాబలే శ్వరవు,ఉమాదేవి, చన్న వెంకట ఉమామహేశ్వరరావు,బొలిశెట్టి శ్రీనివాసరా వు,మద్దుల నారాయణ,పాలకుర్తి నిర్మాలదేవి,మానేపల్లి అరుణ తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్పీని అభినందనలు తెలిపిన షేక్ జిలానీ




చీరాల, మేజర్‌న్యూస్: చీరాల డిఎస్పి మొహమ్మద్ మోయిన్‌ని ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్న సందర్భంగా చీరాల దళిత బహుజన జిల్లా అధ్యక్షుడు షేక్ జిలాని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. వారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిలాని మాట్లాడుతూ చీరాలలో ఉన్న కొన్ని సమస్యల గురించి డీఎస్పీ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. చీరాల పరిసర ప్రాంతాల్లో ఉన్న ట్రాఫిక్ అంతరాయం గురించి కొన్ని సూచనలు వారి దృష్టికి తీసుకెళ్లారు.

## బాపట్ల సమస్యల చిట్టా ఇంచార్జ్ మంత్రి దృష్టికి



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా కలెక్టరేట్ లో జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల, గృహ నిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్థసారథి డిఆర్సి సమావేశానికి హాజరైన సందర్భంగా బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు బాపట్ల నియోజకవర్గ సమస్యలపై వినతి పత్రం అందజేశారు.

## సబ్సిడీ రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మండలంలో బీసీ, ఈ బీసీ సబ్సిడీ రుణాలకు ఈనెల 30 నుంచి ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీవో సింగయ్య మంగళవారం తెలిపారు. దరఖాస్తులను ఫిబ్రవరి 6, 7 దరఖాస్తుల పరిశీలన, 10 న లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని బీసీ, ఈ బీసీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## జాగ్రత్తలు పాటిస్తే అధిక దిగుబడులు



పామూరు, మేజర్‌న్యూస్: రైతన్నలు సాగు చేసిన పంటలలో తగు జాగ్రత్తలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవ చ్చని పామూరు మండల వ్యవసాయా ధికారి కె.రాధ అన్నారు. పొలం పిలు స్తుంది కార్యక్రమంలో భాగంగా సోమ వారం మండలంలోని తూర్పు కోడిగు డ్లపాడు, బొడవాడ గ్రామాలలో నిర్వహిం చారు. కంది, వరి, మిరప పంటలను పరిశీలించారు. వ్యాధులు సోకకుడా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో తూర్పు కోడిగుడ్ల పాడు సర్పంచ్ దారపనేని కొండబాబు, డి.మల్లి కార్జున, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు వినయ్, శ్రీనివాస్ కళ్యాణ్, గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## పశు వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### అల్లూరులో శిబిరంలో జేడి బేబిరాణి

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: పశుకోషకులకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ కే.బేబీరాణి అన్నారు. మంగళవారం అల్లూరు గ్రామంలో నిర్వహించిన పశువైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ మాట్లాడుతూ పశుపోషకులు సకాలంలో పశువులకు టీకాలు వేయించాలని ఆమె అన్నారు. 125 గోడలకు 1200 గొర్రెలకు నట్టల నివారణ మందును పంపిణీ చేశాడు 45 గేదెలకు గర్భకోశ వ్యాధిలకు చికిత్స చేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు సబ్ డివిజన్ ఉప సంచాలకులు ఏవి రమేష్ బాబు రావు గుంట ఏరియా హాస్పిటల్ సహాయ సంచాలకులు బసవ శంకర్రావు, కొత్తపట్నం అల్లూరు పశువైద్యాధికారులు, టి. అనూష, వి. శోభ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి హాకీ పోటీలకు చీమకుర్తి గెలాక్సీ స్పోర్ట్స్ క్లబ్ క్రీడాకారుడు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: స్కూల్ గేమ్ ఫెడరేషన్ అండర్ 19ఆధ్వర్యంలో కాకినాడలో జరిగిన రాష్ట్రస్థాయి హాకీ పోటీల్లో ప్రకాశం జిల్లా తరపున పాల్గొని రాష్ట్ర జట్టుకు ఎంపికైన సూర్యతేజ ఈనెల జనవరి 29 నుంచి ఫిబ్రవరి 02 తారీఖు వరకు జార్ఖండ్ రాజధాని రాంచీలో జరిగే అండర్-19 జాతీయస్థాయి హాకీ పోటీలకు హాకీ ఆంధ్రప్రదేశ్ టీం తరపున పాల్గొం టారని గెలాక్సీ స్పోర్ట్స్ క్లబ్ ఫౌండర్ & కోచ్ వెంకట్ కురిచేటి తెలిపారు. ఎంపికైన క్రీడాకారుడు సూర్యతేజాని అండర్-19 స్కూల్ గేమ్స్ సెక్రెటరీ చింపా రెడ్డి గారు హాకీ ప్రకాశం అసోసియేషన్ సెక్రటరీ ఏ.సుందర్‌రామిరెడ్డి, జాయింట్ సెక్రెటరీ తిరుమల శెట్టి రవికుమార్, గెలాక్సీ స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు తదితరులు అభినందించారు.

## సిఐని సత్కరించిన జర్నలిస్టులు

పొదిలి, మేజర్‌న్యూస్: 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రమైన ఒంగోలు పెరేడ్ గ్రౌండ్లో జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్న పొదిలి సీఐ టి.వెంకటేశ్వర్లను మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో జర్నలిస్ట్ మిత్రులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాకప్పి, బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. సీఐకి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో జర్నలిస్టులు వేణు, బడే, బాజీ, హామద్ విశ్వం, రామకోటిరెడ్డి, ప్రశాంత్, కిషోర్, మదార్,అశోక్, సుబ్బారావు,రాయల్ తదితరులున్నారు.



# కోటి ఇన్సూరెన్స్ కోసం చెల్లిని హతమార్చిన అన్న

### కారు ప్రమాదంగా చిత్రీకరణ – ఏడాది తర్వాత కేసును ఛేదించిన పోలీసులు

### విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించిన సిఐ వెంకటేశ్వర్లు





పొదిలి, మేజర్ న్యూస్: చెల్లెలిపై కోటి రూపాయల ఇన్సూరెన్స్ డబ్బుల కోసం తన సొంత అన్నే హతమార్చిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఈ సంఘటన పూర్వ పరాలపై సిఐ టి.వెంకటేశ్వర్లు మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరించారు. మృతురాలు మాలపాటి సంధ్య పిల్లలు పుట్టకపోవడంతో తన భర్త వద్ద నుండి విడాకులు తీసుకున్నది. ఈ క్రమంలో మృతురాలు మాలపాటి సంధ్య పేరు పై ఆమె అన్న మాలపాటి అశోక్‌కుమార్ సుమారు కోటి రూపాయలు ఇన్సూరెన్స్ చేయించి, తాను చేసిన అప్పులను తన చెల్లెలను చంపి తీర్చుకోవాలనే దురుద్దేశంతో ఆమెను హత్య చేసి, దానికి కార్ ఆక్సిడెంట్ లా చిత్రీకరించారు. మృతురాలిని హాస్పిటల్‌కు తీసుకు వెళ్లాలనే నెపంతో, ఆమెను ఒంగోలుకు అతని కార్‌లో తీసుకుని వెళ్లి, తిరిగి వచ్చే సమయంలో ఆమెకు నిద్ర మాత్రలు ఇచ్చి, స్పృహ లేకుండా నిద్ర పోతున్న సమయములో, పట్టణంలోని హెచ్‌పి పెట్రోల్‌బంకు వద్ద గల నిర్మానుష ప్రదేశం వద్దకు తీసుకొని వెళ్ళి, ఆమె గుండెలపై కూర్చుని, ముఖంపై దిండుతో గట్టిగా అధిమి ఆమెకు ఉపిరి ఆడకుండా చేసి, ఆమె గొంతు నులుమి చంపి దానిని ఆక్సిడెంట్ లా చిత్రీకరించడానికి కార్‌ను ఒక చెట్టుకు గుద్ది, అందరిని నమ్మించే ప్రయత్నం చేశాడు. తదుపరి ముద్దాయి యొక్క స్నేహితుడు ద్వారా పొదిలి ప్రభుత్వ హాస్పిటల్ లో పోస్ట్ మార్టం చేసే వ్యక్తితో మాట్లాడి, ముద్దాయి, అతని చెల్లిని చంపటానికి ఇచ్చిన మత్తు టాబ్లెట్ విషయం నుండి తొలగించు నిమిత్తం పోస్ట్ మార్టం చేసే వ్యక్తి కి రూ.3.5లక్షలను ఇచ్చారు. వారు మార్చిన విషయాలను లాబ్స్‌కు పంపి, ఈ కేసులో సాక్షాలను రూపుమాపారు. ఈ సంఘటనపై పొదిలి పోలీసులు దృష్టి సారించి చేదించారని సిఐ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. కేసును చేదించిన పోలీసులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. విలేఖరుల సమావేశంలో జి.శివ రెడ్డి, ఈశ్వర్, కోటి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో రెండు కల్లుగీత కార్మికులకు మద్యం షాపులు కేటాయింపు

### ఎక్సైజ్ సీఐ ఎం.సుకన్య



చీమకుర్తి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం నూతన మద్యం పాలసీలో కల్లుగీత కార్మికులకు 10% మద్యం షాపులు కేటాయించారు అందులో భాగంగా గౌరవనీయులైన ప్రకాశం జిల్లా కలెక్టర్ గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వటం జరిగింది. అందులో ప్రొహిబిషన్ & ఎక్సజ్ స్టేషన్, చీమకుర్తి పరిధిలో మొత్తం (02) మద్యం షాప్స్ నోటిపై చెయ్యటం జరిగింది అవి సంతనూతలపాడు మండలంలో ఒకటి (గౌడ) మద్దిపాడు మండలంలో ఒకటి (గమల్లా) కులస్తులకు కేటాయించారు. కావున ప్రకాశం జిల్లా లోని సదరు కులస్తులు కుల ధృవీకరణ పత్రం, అనుబంధ కుల (ఉప-కులం) సర్టిఫికేట్, జనన ధృవీకరణ పత్రం తీసుకొని తేది 27-01-2025 నుండి 05-02-2025 వరకు https://hpfsproject.com/linkలో వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి, ఒక వేళ ఆఫ్‌లైన్‌లో చేసుకునే వారు వివరాలు కొరకు ప్రొహిబిషన్ & ఎక్సజ్ స్టేషన్, చీమకుర్తి నందు సంప్రదించవలెను. అదే విధంగా దరఖాస్తు చేసుకునే వాళ్ళు చీమకుర్తి స్టేషన్లో దరఖాస్తు చేసుకోవచ్చని చీమకుర్తి ఎక్సైజ్ సీఐ ఎం.సుకన్య తెలిపారు.

## ప్రభుత్వ భూములను పేదలకు పంచాలని వినతి



యద్దనపూడి, మేజర్‌న్యూస్: మండల డిప్యూటీ తహశీల్దార్ మస్తాన్ రావుకీ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యద్దనపూడి మండలంలో ప్రభుత్వ భూములు అన్యకాంతమై ఉన్నవని, కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను సర్వే చేసి మండల పరిధిలో ఉన్నటువంటి భూములు భూమిలేని నిరుపేదలకు పంచాలని, ఎమ్మార్వోలకు జిల్లా కలెక్టర్ కి ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చిన కూడా స్పందన లేదు, బాపట్ల జిల్లా ఆర్డీవో గ్లోరి భూములు పరిశీలించిన పిదప అసైన్మెంట్ కమిటీ పెట్టించి షెడ్యూల్ కులాలకి డీకే పట్టాలు మంజూరు చేయాలని భూమిని కొలిపించాలని అన్నారు. వెంటనే వాటిని సర్వే చేసి చర్యలు తీసుకోవాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో కొవ్వూరి వెంకటరావు, నలమాల తిరుపతిరావు, విప్పర్ల అబ్రహం, ఏలియా, పల్లెపోగు రాధిక, రాణి గాయత్రి, సరోజినీ, సౌజన్య, మరియమ్మ, సునీత పాల్గొన్నారు.

## బాల నాగయ్యకి కృష్ణకిషోర్‌రెడ్డి ఘన నివాళి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీలోని కొత్తపల్లె గ్రామంలో స్వర్గస్తులైన చిలక బాల నాగయ్య భౌతికకాయానికి గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి పూలమాల వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.



## ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో గౌడ సామాజిక వర్గానికి మూడు మద్యం షాపులు

### ఎక్సైజ్ సిఐ టి.అరుణకుమారి



పొదిలి, మేజర్‌న్యూస్: పొదిలి ఎక్సైజ్ సర్కిల్ పరిధి లో కొనకనమిట్ల, మర్రిపూడి, తర్లుపాడు మండ లాల్లో గౌడ సామాజిక వర్గానికి చెందిన వారికి ప్రభుత్వం మూడు మద్యం దుకాణాలు మంజూరు చేసిందని ఎక్సైజ్ సీఐ టి.అరుణకుమారి తెలిపారు. మంగళవారం స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో ఆమె విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. గౌడ సామాజిక వర్గానికి చెందినవారు ఈనెల 27వ తేదీ నుండి ఫిబ్రవరి 5వ తేదీ వరకు మద్యం షాపులకు దరఖాస్తు చేసుకో వచ్చని పేర్కొన్నారు. కొనకనమిట్ల, మర్రిపూడి మండలా లలో మద్యం షాపులు వేయదల్చినవారు గౌడ, తర్లుపాడు మండలంలో మద్యం షాపు వేసుకునేవారు గౌడ్ సామాజిక వర్గానికి చెందిన వారై ఉండాలని చెప్పారు.మద్యం షాపులు వేయదల్చినవారు రెండు లక్షల రూపాయల డిడి తీయాల్సి ఉందన్నారు. జిల్లా పరిధిలో ఉన్న గౌడ సామాజిక వర్గానికి చెందిన వారు ఎక్కడైనా మద్యం షాపులకు అప్లికేషన్ వేసుకోవచ్చని చెప్పారు. ఫిబ్రవరి 7వ తేదీన ఒంగోలులో లాటరీ ద్వారా మద్యం షాపు దక్కించుకున్న వారు పేర్లను వెల్లడించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం కల్పిం చిన ఈ అవకాశాన్ని గౌడ సామాజిక వర్గానికి చెందిన వారు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## రాష్ట్ర రాజకీయ చిత్రపటాన్ని మార్చి వేసిన యువగళం పాదయాత్ర



మార్టూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర మంత్రి ఎన్డీఏ కూటమి యువ నాయకులు నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర రాష్ట్ర రాజకీయ చిత్రపటాన్ని మార్చి వేసిందని ఎన్డీఏ కూటమి నాయకుడు నలమాల తిరుపతిరావు అన్నారు. గత ప్రభుత్వ ఐదేళ్ల అరాచక పాలనపై సమర శంఖం పూరించి రాష్ట్ర రాజకీయాలను మలుపు తిప్పిన చారిత్రక యువగళం పాదయాత్ర ప్రారంభమై రెండేళ్లు పూర్తి అయిన సందర్భంగా నలమాల తిరుపతిరావు ఒక ప్రకటనలో విడుదల చేశారు. రాష్ట్రంలో ఐదు కోట్ల మంది ఆశలు ఆశయాలను ప్రతిభందిస్తూ చిత్తూరు జిల్లా కుప్పం శ్రీ వరదరాజస్వామి పాదాల చెంత నుండి 2023 జనవరి 27వ తేదీన పాదయాత్రగా ప్రజల్లోకి వెళ్లిన నారా లోకేష్ యువ గళంతో రాష్ట్ర రాజకీయ చిత్రపటాన్ని మార్చి వేశారన్నారు.

రాష్ట్రంలోని 11 జిల్లాల్లోనీ 97 అసెంబ్లీ నియోజకవర్గాలు, 232 మండలాలు, మున్సిపాలిటీలు, 2097 గ్రామాల మీదగా 226 రోజులు పాటు 3132 కిలోమీటర్ల యువగళం పాదయాత్ర సాగిందన్నారు. ప్రజల కష్టాలు వింటూ కన్నీళ్లు తుడుస్తూ సాగిన యువగళం పాదయాత్ర ప్రజా చైతన్యంలో సంపూర్ణ విజయం సాధించిందని పేర్కొన్నారు. గత ఏడాది జరిగిన సావిత్రిక ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వం స్థాపించడంలో యువ గళం పాదయాత్ర కీలక పాత్ర పోషించారు.

## గౌడ సామాజికవర్గానికి మద్యం షాపుల నోటిఫికేషన్ విడుదల

తర్లుపాడు, మేజర్‌న్యూస్: పొదిలి, కొనకనమిట్ల, తర్లుపాడు మండలాల్లో గౌడ సామాజి వర్గానికి చెందిన వారికి మద్యం దుకాణాలు ఏర్పాటుకు నోటిఫికేషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ఈనెల 27 తేదీ నుండి ఫిబ్రవరి 5వ తేదీ వరకు ఆయా షాపులకు గౌడ సామాజిక వర్గానికి చెందినవారు అప్లికేషన్ పెట్టుకోవాలి, అప్లికేషన్ ఫీజు రెండు లక్షలు డిడి రూపంలో తీయాలన్నారు.

ఏడవ తేదీన ఒంగోలులో లాటరీ జిల్లా పరిధిలో ఉన్నవారు ఎక్కడైనా ఏ షాపుకైనా అప్లికేషన్ వేయవచ్చు అని ఎక్సైజ్ సీఐ టి.అరుణ కుమారి తెలిపారు.








# ఫొటో, వీడియోగ్రాఫర్స్‌కు అండగా ఉంటా

### సమస్యలను పరిష్కరిస్తాం, ఇళ్ల స్థలాలు మంజూరుకు సహకరిస్తాం

### ఫొటో, వీడియో గ్రాఫర్లకు ఐడి కార్డులు పంపిణీలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ హామీ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఫొటో, వీడియో గ్రాఫర్స్‌కు అండగా ఉంటా, మీకు ఎలాంటి సమస్య వచ్చినా నా వద్దకు రావాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ సూచించారు. మంగళవారం ఒంగోలులోని తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపంలో ది ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ డెవలప్మెంట్ అసోసియేషన్ ఒంగోలు వారి సర్వసభ్య సమావేశం, ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్‌కు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దామచర్ల జనార్ధన్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. కానన్ కెమెరా కంపెనీ ట్రైనర్ మాస్టర్ షేక్ పర్వేజ్ నూతన కెమెరాల లేటెస్ట్ అప్డేట్స్ గురించి వివరించారు. అనంతరం శాసనసభ్యులు దామచర్ల ఫొటో, వీడియో గ్రాఫర్స్‌కు ఐడి కార్డ్సులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ ఫొటోగ్రాఫర్స్‌కి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసాను ఇచ్చారు. మీకు రాబోవు రోజుల్లో పట్టణంలో రెండు సెంట్లు ఇళ్ల స్థలాల్లో మీకు కూడా ప్రథమ ప్రాధాన్యత కల్పిస్తానని చెప్పారు. అలాగే ఫొటోగ్రాఫర్స్‌కు పోస్టల్ డిపార్ట్మెంట్ కల్పిస్తున్న గ్రూప్ ఇన్సూరెన్స్ మంచి కార్యక్రమం మీరు ఫంక్షన్ల నిమిత్తం వివిధ ప్రాంతాలకు వెళ్లి ఫొటోగ్రఫీ చేసి వచ్చేటప్పుడు ఏవైనా విపత్తు సంభవిస్తే ఈ ఇన్సూరెన్స్ అనేది మీ కుటుంబానికి ఒక చేయూతగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించిన కార్యవర్గ గౌరవాధ్యక్షులు జెమినీ శ్రీనివాస్, అడ్వైజర్స్ మట్ట సత్యం, ఉదయ హరిబాబు, ప్రెసిడెంట్ స్పందన వెంకట్రావు, సెక్రెటరీ చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు ఉప్పుటూరి చంద్ర, వెంకటేశ్వర్లు, ట్రెజరర్ రసూల్, భాస్కర్, పొదిలి శ్రీనివాస్, కార్యవర్గం, మిగతా ఇసీ మెంబర్లను కార్యక్రమానికి విచ్చేసిన దాదాపు 400 మంది ఫొటోగ్రాఫర్లను అభినందించారు. అదే విధంగా ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించిన సాయి ఫొటో గూడ్స్ సాయిని అసోసియేషన్ వారు అభినందించారు. ఈ కార్యక్రమానికి జెమిని శ్రీనివాస్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తూ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ హైదరాబాదు నుండి కేవలం ఫొటోగ్రాఫర్స్ మీద అభిమానంతో ఈ కార్యక్రమానికి విచ్చేసి అభినందించినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేశారు. పట్టణాభివృద్ధిలో మీతో పాటు మేము కూడా మొక్కలు నాటే కార్యక్రమానికి మాకు ఒక ఏరియా కేటాయిస్తే మేము ఆ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని చెప్పారు. ప్రెసిడెంట్ వెంకట్రావు మాట్లాడుతూ కార్యక్రమానికి విచ్చేసిన గొట్టిపాటి నాగేశ్వరరావు, పి9 కిరణ్ కార్యక్రమానికి విచ్చేసిన ఎలక్ట్రానిక్ మీడియా ప్రింట్ మీడియా మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు.

# కమ్మ సేవా సంఘం సేవలు విస్తృతం

### పది విద్యార్థులకు స్టడీ మెటీరియల్, పేద విద్యార్థినికి ఫీజుకు ఆర్థిక సహాయం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం ఆధ్వర్యంలో ఒంగోలు లాస్య హెటల్లో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కాకతీయ విద్యా ట్రస్ట్, విజయవాడ కమ్మవారి సేవా సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం జిల్లా అధ్యక్షులు మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ హైదరాబాద్ కాకతీయ విద్యా ట్రస్ట్ ఆధ్వర్యంలో కృష్ణా జిల్లా పెనమలూరు, గుంటూరు జిల్లా కోటప్పకొండ ప్రాంతాల్లో బాలికల వసతిగృహాన్ని ఏర్పాటు చేసి సహాయ కార్యక్రమాలు నిర్వహించటం గొప్ప విషయం అన్నారు. కాకతీయ విద్య ట్రస్ట్ చైర్మన్ గూడూరు సత్యనారాయణ మాట్లాడుతూ కమ్మ కమ్యూనిటీలోని పేద విద్యార్థులకు తమ హాస్టల్‌లో ఉచిత విద్యతోపాటు భోజన వసతి హాస్టల్ వసతి సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పారు. ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం, విజయవాడ కమ్మవారి సేవా సంఘం ఆధ్వర్యంలో ఒంగోలు డిఆర్‌ఆర్‌ఎం స్కూలుకు, ఉలిచి హైస్కూల్‌కు పదోతరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్, ఒంగోలు చైతన్య కళాశాలలో ఇంటర్ సెకండియర్ చదువుతున్న పేద విద్యార్థినికి రూ.20 వేలు ఫీజు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో దప్పలపూడి జగదీష్ గుమ్మడి రాధాకృష్ణ, కనకమెడల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



# నిబద్ధతతో పనిచేస్తే అభివృద్ధిలో పురోగతి

**మొదటి పేజీ తరువాయి** ఇబ్బందులు తొలగించడానికి గుంతలురహిత రహదారులను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. మరమ్మతు పనులలో గుత్తేదారులు నాణ్యత పాటించకపోతే ఒప్పందాలను రద్దు చేయాలని ఆదేశించారు. స్థానిక ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ సమస్యలన్నీ పరిష్కరించాలన్నారు. గుంతలు పూడ్చే కార్యక్రమంలో జాప్యంపై పలువురు ప్రజాప్రతినిధులు ఆర్‌అండ్‌బి అధికారులను ప్రశ్నించారు. నేటికీ పనులు ప్రారంభించకపోతే రద్దు చేయాలని, నిబంధనలు విస్మరించిన గుత్తేదారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇంజినీరింగ్ అధికారులు ఏం చేస్తున్నారన్నారని, అధికారులు శ్రద్ధతో పనిచేస్తేనే పురోగతి ఉంటుందన్నారు.

అమృతధార పథకం కింద ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందించే ప్రక్రియ త్వరలో తెలిపారు. లేఅవుట్‌లలో తాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు. పిఎంఏవై కింద మంజూరు చేసిన గృహాలు డిసెంబర్‌లోగా నిర్మాణాలు పూర్తి చేయాలని మంత్రి తెలిపారు. కేంద్రం ఇచ్చిన గడువులోగా నిర్మాణాలు చేయలేకపోతే నిధులు మురిగిపోతాయన్నారు. రూ.110 కోట్లతో బాపట్లలో ఉపాధి పనులు జరుగుతుండగా, రూ.31 కోట్ల పనులు మిగలడంపై అసహనం వ్యక్తం చేశారు. లేఅవుట్ లలో నిర్మాణం పూర్తిచేసిన గృహాలను ఫిబ్రవరి ఒకటిన ప్రారంభించాలని చెప్పారు. సూర్యలంక, చీరాల బీచ్ అభివృద్ధిపై ప్రతిపాదనలు సిద్ధం చేస్తే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తామని చెప్పారు. సూర్యలంక బీచ్ అభివృద్ధికి రూ.97 కోట్లతో డిపిఆర్ సిద్ధం చేసి కేంద్రానికి నివేదించామన్నారు. సర్వీస్ సెక్టార్లు పెరిగితే ఉపాధి అవకాశాలు, ఆదాయం వృద్ధి అవుతోందన్నారు. ఇందుకోసం రానున్న బడ్జెట్లో నిధులు కేటాయించేలా సీఎం దృష్టికి తీసుకువెళ్తామన్నారు.

## విద్యుత్తు సమస్యల్లేకుండా చర్యలు: మంత్రి గొట్టిపాటి

విద్యుత్ సమస్యలు రాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. సూర్య ఘర్ పథకం కింద 334 యూనిట్లు ఏర్పాటు చేశామని, మరింత విస్తరింప చేయడానికి బ్యాంకులు సహకరించాలన్నారు. అద్దంకి నియోజక వర్గాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుంటామన్నారు. ఆలస్యంగా వచ్చే ఖరీఫ్ సీజన్ పంటల దిగుబడి, ముందుగా వచ్చే రబీ దిగబడి అంశాలను డిఆర్సీలో తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపాలన్నారు. గుండ్లకమ్మ రిజర్వాయర్‌లో మత్స్య సంపద వృద్ధికి నాలుగు లక్షల చేప పిల్లలు వేయాలన్నారు. ప్రకాశం, బాపట్ల జిల్లాలు ఒకేసారి చేపలు



పిల్లలు వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. బల్లికురవ మండలంలోని కొనిదన, తదితర నాలుగు గ్రామ పంచాయతీలలో ఏడు నెలలుగా పనులు చేయకపోవడం ఏమిటని అధికారులను ప్రశ్నించారు. సర్పంచులను సంప్రదించి పనులు వేగంగా చేపట్టాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకం కింద నిర్మించే తొమ్మిది అడుగుల సిసి రోడ్లతో ఇబ్బందిగా ఉందని, 15 అడుగులకు పెంచి నిర్మించాలన్నారు. బాపట్ల మండలం చింతగుంపల గ్రామంలో 80 స్తంభాలు నూతనంగా వేయాలని ఆదేశించారు. అన్న క్యాంటీన్లను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు.

## కాల్వల మరమ్మతులు చేపట్టాలి: మంత్రి అనగాని

సాగునీటి కాల్వల మరమ్మతు పనులు అత్యవసరంగా చేపట్టాలని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశించారు. వెల్లటూరు కాల్వ పనులలో జాప్యం చేయరాదన్నారు. రేపల్లె నియోజకవర్గంలో ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీలు చేయాలన్నారు. ఇటీవల జరిగిన తనిఖీలలో దస్త్రాలు చూపకుండా పలుమార్లు ఇబ్బందులు పెడుతున్న వ్యక్తులను సస్పెండ్ చేయాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖలో డ్రోన్ల వినియోగంపై శిక్షణ, అవగాహన కల్పించాలన్నారు. ఆక్వా హబ్ ఏర్పాటుకు అధికారులు శరవేగంగా పనులు చేపట్టాలన్నారు. రేపల్లె రహదారులపై గుంతలు పూడ్చే కార్యక్రమం నాణ్యత లోపించిందన్నారు. టైల్స్ ముక్కలు వేసి గుంతల పూడ్చడం ద్వారా ప్రమాదం జరిగి నలుగురికి తీవ్ర గాయాలయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాణ్యత లేకుండా పనిచేస్తే ప్రజలు చాలా ఇబ్బందులు పడతారన్నారు. బాధ్యతగా పని చేయండి, విధుల పట్ల శ్రద్ధ చూపాలని హెచ్చరించారు.

## రుణ సదుపాయం కల్పించాలి: ఎంపి తెన్నేటి

బాపట్లకు వైద్యకళాశాల నిర్మాణానికి మూడో విడతలో నిధులు విడుదల చేస్తామని సీఎం హామీ ఇచ్చినట్లు బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు రుణ సదుపాయం కల్పించాలని అధికారులకు సూచించారు. సూర్యఘర్ పథకానికి బ్యాంకుల సహకరించాలన్నారు.

## రూ.3,500 కోట్లతో డిపిఆర్: కలెక్టర్ వెంకటమురళి



ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీటి నీరు సరఫరా చేయడానికి రూ.3,500 కోట్లతో డిపిఆర్ పంపామని కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. అమృతధార పథకం కింద 2.16 లక్షల గృహాలకు ట్యాప్ కనెక్షన్లు ఇవ్వడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రకాశం బ్యారేజీ నుంచి వేమూరు, రేపల్లె, బాపట్ల, చీరాల, పర్చూరు నియోజకవర్గాలలోని 18 మండలాలకు నీరు అందించేలా రూ.1,820 కోట్లతో నివేదించామన్నారు. నాగార్జునసాగర్ నుంచి ఐదు మండలాలకు నీరు ఇచ్చేలా రూ.450 కోట్లు, గుండ్లకమ్మ రిజర్వాయర్ నుంచి రెండు మండలాలకు నీరు ఇవ్వడానికి రూ.200 కోట్లతో ప్రతిపాదనలు పంపామన్నారు. త్వరలో నిధులు వచ్చే అవకాశం ఉందన్నారు. బాపట్ల ఏరియా ఆసుపత్రిని జిల్లా ఆసుపత్రిగా ప్రతిపాదనలు పంపగా మంజూరు ప్రక్రియలో ఉందన్నారు. ఎన్ఆర్‌సి కేంద్రం మంజూరు అయిందని, ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు కానుందన్నారు. డిఆర్‌సిలో సమీక్షించిన అంశాలన్నీ పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

## కాలువలపై ఆక్రమణలు అరికట్టాలి: ఎమ్మెల్యే వేగేశన



సాగునీటి కాలువల ఆక్రమణ అరికట్టాలని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ కోరారు. డిబిసి రోడ్డుపై పాత బ్రిడ్జిని తొలగించి ఛానల్ వెడల్పు చేయాలన్నారు. కాల్వలపై లస్కర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఎత్తిపోతల పథకాలకు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలన్నారు. రహదారుల మరమ్మతులు త్వరగా పూర్తిచేసి ప్రజల సమస్యలు పరిష్కరించాలన్నారు. గుంతలు పూడికలో నాణ్యత లోపించడంతో ప్రజల అవస్థలు పడుతున్నారని మంత్రి దృష్టికి తెచ్చారు. సూర్యలంక బీచ్ నిర్వహణ పంచాయతీకి అప్పగించాలి లేదా పర్యాటక శాఖ బాధ్యత తీసుకోవాలని మంత్రిని కోరారు. అడవి గ్రామంలో అటవీ శాఖ భూమి సేకరించి బోట్ షికార్ అవకాశం కల్పించాలన్నారు. బీచ్‌లో సౌకర్యాలు ఏర్పాటు చేసి, అభివృద్ధికి మరింత చొరవ చూపాలన్నారు.

## నిధుల విడుదల పట్టించుకోవడంలేదు: ఎమ్మెల్యే ఆనందబాబు



లంక గ్రామాలలో తాడిగిరి పాలెం, పోతుర్లంక ఎత్తిపోతల పథకలు మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకు రావాలని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు కోరారు. వివిధ పనులకు సంబంధించిన బిల్లులు నిలిచాయని, నిధుల విడుదలకు మండల స్థాయి అధికారులు పట్టించుకోవడం లేదని మంత్రి దృష్టికి తెచ్చారు.

## అధ్వానంగా ఎత్తిపోతల నిర్వహణ: ఎమ్మెల్యే ఏలూరి



పర్చూరు నియోజకవర్గంలో ఎత్తిపోతల పథకాల నిర్వహణ అధ్వానంగా ఉందని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చెప్పారు. 40 వేల ఎకరాలు ఎత్తిపోతల పథకాలపై ఆధారపడి రైతులు సాగు చేసుకుంటున్నారని, ప్రస్తుతం నష్టాలు చవిచూస్తున్నారని వివరించారు. రైతులను ఆదుకోవాలని అన్నారు. కొత్త లేఅవుట్లలో తాగునీటి సౌకర్యం కల్పించాలని మంత్రిని కోరారు. సి ఆర్ ఎఫ్ నిధులతో రోడ్లు నిర్మించలేదని మంత్రి దృష్టికి తెచ్చారు. రహదారులు సరిగా లేక ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. మరమ్మతు పనులు సరిగా జరగడం లేదని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

## మరమ్మతులు వేగంగా చేపట్టాలి: ఎమ్మెల్యే కొండయ్య



చీరాల నియోజకవర్గం ఎత్తిపోతల పథకాలపై ఆధారపడి ఉందని, మరమ్మతు పనులు వేగంగా చేపట్టాలని చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం.కొండయ్య తెలిపారు. అభివృద్ధి పనులకు ప్రతిపాదన పంపి నిధుల విడుదలకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్‌గౌడ్, అధికారులు పాల్గొన్నారు.

## భట్టిప్రోలులో పొలం పిలుస్తోంది




భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండలం కేంద్రమైన భట్టిప్రోలు గ్రామం లో మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యం లో మంగళవారం మొక్కజొన్న పంటలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.మొక్కజొన్నలో సస్యరక్షణ చర్యలు చేపట్టి అధిక దిగుబడులు సాధించాలని వ్యవసాయ అధికారి కె.లక్ష్మి ప్రసన్న రైతులకు సూచించారు.ఈ కార్యక్రమం లో భాగంగా మొక్కజొన్న పంట పొలాలను పరిశీలించి,కాండం తొలుచు పురుగు ఉనికి ని గుర్తించి దాని నివారణకు గాను పలు సూచనలు చేశారు.కా ర్భోఫ్యూరాన్ 3జి గుళికలు ఎకరానికి 4 కిలోలు చొప్పున మొవ్వ సుడుల లో వేయాలని తెలియజేసారు.అలానే రైతులు అందరూ రెండవ పంట ను,ఈ పంట నమోదు చేయించుకొని,ఈ కే వై సి చేయించుకోవాలని ఏ వో తెలియజేసారు.ఈ కార్యక్రమంలో రైతులు కుక్కల వెంకటేశ్వరరావు,కుక్కల వెంకటరామయ్య,డొక్కు సుబ్బయ్య,ఏఈఓ అబ్బూరి మైత్రేయ,రత్నరాజు,హరి తదితర రైతులు పాల్గొన్నారు.

## శనగలో కుంకుమ తెగులు పట్ల అప్రమత్తంగా ఉండాలి




అద్దంకి, మేజర్‌న్యూస్: శనగ లో కుంకుమ తెగులు పట్ల అప్రమత్తం గా ఉండాలని అద్దంకి సహాయ వ్యవసాయ సంచాలకులు కె ధనరాజ్ అన్నారు. మండలంలోని మణికేశ్వరం, కొంగపాడు గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమం లో భాగం సహాయ వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ శనగ లో కుంకుమ తెగులు నివారణ కొరకు హెక్సాకొణాజోల్ 400 ఎంఎల్ ఎకరాకు పిచికారీ చేసుకోవాలని సూచించారు.మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ మాట్లాడుతూ శనగ రైతులందరూ ఈ పంట నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమం లో ఉద్యాన అధికారి ఎస్ దీప్తి, గ్రామ వ్యవసాయ సహాయకులు రాణి , గుడిపూడి బ్రహ్మయ్య, నర్రా బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయం సిబ్బంది సమయపాలన పాటించాలి

**చైర్మన్ అబ్దుల్ గఫార్ ఆకస్మిక తనిఖీ**



కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ పరిధిలోని 8వ సచివాలయాన్ని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో కొంతమంది సిబ్బంది లేకపోవడంతో చైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మూమెంట్ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది సమయ పాలన పాటించి, విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. సచివాలయ సిబ్బంది కార్యాలయ పని మీద బయటకు వెళ్ళినప్పుడు తప్పకుండా మూమెంట్ రిజిస్టర్లో పొందుపరచాలని తిరిగి రాగానే సమయము నమోదు చేసుకోవాలని సూచించారు. పనిమీద సచివాలయంకు వచ్చిన ప్రజలను తిప్పుకోకుండా వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులకు అందే విధంగా సిబ్బంది పనిచేయాలన్నారు. సిబ్బంది బాధ్యతా రహితంగా పని చేస్తే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి వారిపై శాఖా పరమైన, క్రమశిక్షణ చర్యలు తీసుకొనేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# విద్యపై మక్కువ పెంచుకోవాలి: సిఐ మల్లికార్జునరావు



రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి విద్యార్థి పాఠశాలలో చేరిన నాటి నుంచే విద్య పట్ల మక్కువ పెంచుకోవాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున రావు సూచించారు పట్టణంలోని చలపతిరావు ఎడ్యుకేషనల్ సొసైటీ రామకృష్ణ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ను ప్రతి మంగళవారం పాఠశాల సందర్శన అనే కార్యక్రమంలో భాగంగా సి.ఐ పాఠశాలను సందర్శించి విద్యార్థినీ, విద్యార్థులకు అమూల్యమైన సందేశాన్ని ఇచ్చారు. అనంతరం సిఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పాజిటివ్ థింకింగ్, పట్టుదల సమయస్ఫూర్తి అవగాహన వంటి విషయాలను కలిగి ఉండటం వలన జీవితంలో ఎంత రాణించవచ్చు అనే విషయాన్ని కథల రూపంలో విద్యార్థినీ విద్యార్థులకు వివరించాలని తెలిపారు. అలాగే నెగిటివ్ థింకింగ్ తొందరపాటుతనం వలన జరిగే అనర్థాలను గురించి కూడా విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు. మధ్య మధ్యలో విద్యార్థినీ విద్యార్థులను జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలు సంధిస్తూ విద్యార్థుల యొక్క ఆసక్తి ,దార్శనికత, అవగాహనలను పరిశీలించి వారికి ఆ విషయాన్ని పెంపొందించుకోవడానికి సూచనలు సలహాలను ఇచ్చారు. పాఠశాల కరస్పాండెంట్ అవర్ల మాట్లాడుతూ సిఐ అందించిన ఈ అమూల్యమైన సందేశాన్ని పాటించాలని కోరారు.ఇందులో భాగంగా నర్సరీ నుండి యుకేజీ వరకు గల విద్యార్థినీ విద్యార్థులు, ఈ సంవత్సర కాలంలో వాడు నేర్చుకున్న విషయాలను వారి అవగాహనను వ్యక్తపరుస్తూ, ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి జీవితము బుడిబుడి అడుగులతోనే మొదలవుతుంది ,అనే విషయాలు మనకు ఎంతో ఆనందాన్ని ఇస్తాయి అన్నారు. పాఠశాల ప్రయాణం లో వారు ఏ ఏ విషయాలను నేర్చుకుంటున్నారు అనే ఆసక్తి ఉండి తీరుతుందన్నారు. వారి ఆసక్తిని, వారి పిల్లల ప్రయాణాన్ని, వారి కళ్ళకు కట్టినట్లుగా చూపించడమే ఈ ఫుట్ ప్రింట్స్ యొక్క ముఖ్య ఉద్దేశమని కరస్పాండెంట్ కుర్రా అవర్ల తెలియజేశారు.

# జీవాల్లో వ్యాధుల నివారణకు ఆరోగ్య శిబిరాలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం పశువులు జీవాల్లో వ్యాధుల నివారణకు ముందస్తుగా గ్రామాల్లో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు మండల పశువైద్యాధికారి డాక్టర్ షేక్ మునీర్, వెంగనగుంట పంచాయతీ సర్పంచ్ మద్దిశెట్టిశైలజ నరసింహ అన్నారు. మంగళవారం మండలంలోని వెంగనగుంట, కంభంపాడు పంచాయతీల్లో పశుఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంగనగుంటలో సర్పంచ్ మద్దిశెట్టి పశుసంక్షేమ కరపత్రాలు ఆవిష్కరించి అనంతరం గ్రామంలో జీవాలకు నట్టల నివారణ మందులు వేశారు. ఈ సందర్భంగా మద్దిశెట్టి నరసింహ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పాడిపశు రైతుల సంక్షేమానికి ప్రత్యేక కృషిచేస్తున్నట్లు ప్రజలు ఉపయోగించుకోవాలని అన్నారు. అదేవిధంగా కంభంపాడు గ్రామంలో డాక్టర్ మునీర్ గేదెలను జీవాలను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో డాక్టర్ మునీర్, సర్పంచులు మద్దిశెట్టి శైలజ నరసింహ, మర్రి రామయ్య, పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడులు పొందాలి




వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: మొక్కజొన్న సాగులో రైతులు యాజమాన్య పద్ధతుల పాటించాలని వేమూరు మండల వ్యవసాయ అధికారి సిహెచ్ సునీత తెలియజేశారు. మంగళవారం మండలంలోని జంపని గ్రామంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు పులుసూచనలు అందజేశారు. మొక్క జొన్నలో కత్తెర పురుగు నివారణకు హిమామిషన్, బెంజిట్ 100 గ్రాములు ఎకరాకు వాడాలన్నారు. హెక్స కొనజోల్ మరియు రబ్బర్ పురుగు నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

# మచ్చల పురుగుతో పంటనష్టం



నగరం, మేజర్‌న్యూస్ : రబీలో మినుము పంట అధికంగా పండిస్తున్నందున పూత దశలో మచ్చల పురుగు పూలను గూడుగా చేసికొని లోపలి పదార్థాలను తింటుందని దీని నివారణకు పైరుపై 5% వేపగింజల కషాయం లేదా వేపనూనె 5 ఎంఎల్ ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేసి నివారించుకోవాలని మండల వ్యవసాయాధికారి వేమూరి రమేష్‌బాబు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని మంత్రిపాలెం,అల్లపర్రు గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల వద్ద వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. రమేష్‌బాబు మాట్లాడుతూ కాండపు ఈగ కాయలు తయారు సమయంలో గూడుకట్టి కాయలకు రంధ్రంచేసి లోపలి గింజలను తినటంలో అధికంగా పంట నష్టం కలుగుతుందని, దీని నివారణకు ఎసిపెట్ ఒక గ్రాము లేక డైమిథోయేట్ 2 ఎంఎల్ లీటరు నీటిలో కలిపి పిచికారి చేసి నివారించుకోవాలన్నారు. ఆకు ఎండి రాలిపోకుండా మాంకోజెబ్ 2.5 గ్రాములు లేదా 3 గ్రాముల కాపర్ ఆక్సిక్లోరైడ్ లేదా 2 ఎంఎల్ హెక్సకొనజోల్ 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు మందులు మార్చి పిచికారి చేసి నివారించుకోవచ్చని అన్నారు. అనంతరం వ్యవసాయాధికారులు పొలాలను సందర్శించి రైతులకు తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏఈఓ కె. నాగశ్రీనివాసరావు, గ్రామ వ్యవసాయ సహాయకురాలు ఎం. ప్రియాంక, రైతులు పాల్గొన్నారు.

# న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు




అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి మరియు మండల న్యాయ సేవాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు మంగళవారం జరిగింది. స్థానిక రోటరీ కార్యాలయం నందు జరిగిన ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ, జల సంరక్షణ, లింగ నిర్ధారణ పరీక్షలు, వినియోగదారుల హక్కుల పరిరక్షణ అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు ప్రకాష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కొరకు పాటు పడాలని, పర్యావరణము సరిగా లేకపోతే మానవ మనుగడకే ప్రమాదమని పేర్కొన్నారు. మహమ్మద్ రఫీ మాట్లాడుతూ లింగనిర్ధారణ పరీక్షలు చేయటం చట్టప్రకారం నేరమని అన్నారు. రోటరీ అధ్యక్షులు వీరయ్య మాట్లాడుతూ వినియోగదారుల పరిరక్షణ చట్టంలోని హక్కులు తెలుసుకొని మోసపోకుండా ప్రజలు జాగ్రత్తతో మెలగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ సెక్రటరీ చుండూరి మురళీ సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, న్యాయ వాదులు మర్ల శ్రీనివాసరావు, రోటరీ సభ్యులు అళహరి హరి ప్రసాద్, పసుపులేటి ఆంజనేయులు, చిన్ని కామేశ్వరరావు, కృష్ణ, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## భాజపా మండల అధ్యక్షుడిగా నక్క పేరి రెడ్డి



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మండల అధ్యక్షునిగా నక్క పేరి రెడ్డి ఏకగ్రీవ ఎన్నికయ్యారు. మండల ప్రతినిధిగా అడపాల శ్రీరామయ్యను ఎన్నుకోవడం జరిగింది. భాజపా కార్యాలయంలో పార్టీ జిల్లా ఎన్నికల అధికారి జగన్నాథ్ శాస్త్రి, మండల ఎన్నికల అధికారి కేతినేని తిరుపతయ్య ఆధ్వర్యంలో మంగళవారం భాజపా కార్యాలయంలో ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయబడింది. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీ నారాయణ, మండల బూత్ అధ్యక్షులు గుర్రం శ్రీనివాసగుప్త, పట్టణ అధ్యక్షులు బ్రహ్మాండం బాల నారాయణ, నల్లమోతు సుబ్బారావు, శ్యామ్ దాన్, చరణ్ తేజ, వల్లూరు భవన్నారాయణ, రోషి రెడ్డి, ఏడుకొండలు, కె. శ్రీనివాసరావు ఎం.శ్రీనివాసరావు,మాధవి, క్రియాశీలక సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనవాణిలో రామచంద్రాపురం గ్రామ సమస్య



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గం అడవి పంచాయతీలోని రామచంద్రపురంలో మత్స్యకారుల ప్రధాన సమస్యను బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన దృష్టికి తీసుకురాగా వారు జనసేన పార్టీ ముఖ్య కార్యాలయం మంగళగిరిలో నిర్వహించు జనవాణి కార్యక్రమంలో సుమారు 150 మంది గ్రామస్తులు కలిసి వారి సమస్యను ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరవరపు విజయ్ కుమార్, ఫిషరీస్ డిపార్ట్మెంట్ కమిషనర్ వద్దా వారి సమస్యను విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి త్వరలోనే వారి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, జనసేన పార్టీ బాపట్ల జనసేన పార్టీ రూరల్ పార్టీ అధ్యక్షులు దాసరి ఏసుబాబు, పిట్టల వాని పాలెం మండల అధ్యక్షులు హుస్సేన్ బేగ్, లీగల్ సెల్ సభ్యురాలు కత్తి నాగలక్ష్మి, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉచిత పశు వైద్యశిబిరం



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చిలుకూరుపాడు గ్రామంలో ఉచిత పశు వైద్య ఆరోగ్య శిబిరం మంగళవారం పశువైద్యాధికారిణి జై.శ్రావణి పేర్కొన్నారు. ఈ ఆరోగ్య పశు వైద్య శిబిరం ద్వారా 45 మంది పోషకులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందు లు కూడా ఇవ్వడం జరిగింది అన్నారు. ఈ శిబిరంలో దూడలకు గేదెలు, గొర్రె లు, మేకలకు నట్టల నివారణ మందు లు తాగించడం జరిగిందని తాగించడం పశు వైద్య అధికారిణి శ్రావణి పేర్కొన్నారు.

## కే.బిట్రగుంటలో 'పొలం పిలుస్తుంది'




జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కే.బిట్రగుంట గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ శాఖ డి.యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమానికి సింగరాయకొండ సహాయ వ్యవసాయ సంచాలకులు సింగరాయకొండ నిర్మల కుమారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కందుకూరి కృషి విజ్ఞాన కేంద్రం నుండి శాస్త్రవేత్త డాక్టర్ వెంకటేష్ రైతులకు పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు, ముందుగా వరి పంటను సాగు చేసిన పొలాలను క్షేత్రస్థాయిలో సందర్శించారు పైరులో మెడ విరుపు తెగులు ఉన్నట్టు గుర్తించినట్లు జరిగిందన్నారు. గ్రామాల్లో శనగపొలాలను కూడా పరిశీలించినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి డి.యుగంధర్ రెడ్డి తెలిపారు. అనంతరం వారు తగు సలహాలు, సూచనలు తెలియచేశారు.

## రైతు సేవ కేంద్రంలో పొలం పిలుస్తుంది



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని గణపవరం గ్రామ రైతు సేవా కేంద్రం నందు పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పరిమి శేషమ్మ అధ్యక్షత వహించడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి, గ్రామ ఉద్యాన సహాయకులు, గ్రామ రైతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు ఉపయోగిస్తూ తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించాలి అని తగు సూచనలు చేస్తూ రైతులకు అవగాహన కల్పించారు. భూమి ఉన్న ప్రతి ఒక్క రైతు తమ పేరును ఫార్మర్ రిజిస్ట్రీ సైట్‌లో రైతు సేవా కేంద్రం నందు నమోదు చేసుకున్నట్లయితే ఆ రైతుకు ఒక ఐడి నెంబరు ఇవ్వడం జరుగుతుంది అని ఆ ఐడి నెంబర్ ద్వారా ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా ఇచ్చు సబ్సిడీలు, రుణాలు, పథకాలు మొదలైన అన్నింటికీ ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ అవకాశాలను గ్రామంలోని ప్రతి ఒక్క రైతు వినియోగించుకోవాలని తెలియజేశారు.

## అంగన్వాడీ సిబ్బంది మట్టి ఖర్చులకు రూ.15 వేలు మంజూరు



అద్దంకి, మేజర్‌న్యూస్: స్త్రీ శిశుసంక్షేమ శాఖ జేడీని కలిసిన తెలుగునాడు అంగన్వాడీ ట్రేడ్ యూనియన్ నేతలు. విధుల్లో ఉంటూ అకస్మాతుగా మృతిచెందిన అంగన్వాడీ కార్యకర్త/ఆయాల మట్టి ఖర్చుల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం రూ.15 వేలు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మంగళవారం గుంటూరు లోని స్త్రీ శిశు సంక్షేమ కార్యాలయం వద్ద రాష్ట్ర సంయుక్త సంచాలకురాలు మనోరంజనిని తెలుగునాడు అంగన్వాడీ ట్రేడ్ యూనియన్ నేతలు కలిశారు. ఈసందర్భంగా యూనియన్ అధ్యక్షురాలు అనంతలక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడీలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు జేడీ దృష్టికి తీసుకెళ్లినట్లుచెప్పారు. కూరగాయలు, గ్యాస్, పోపు దినుసుల ధరలు మార్కెట్ ధరలకు అనుగుణంగా పెంపుదల చేస్తామని హామీ ఇచ్చారు. అపరిష్కృతంగా ఉన్న అన్నిసమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని జేడీ హామీ ఇచ్చినట్లు అనంతలక్ష్మి తెలిపారు. ఆమె వెంట రాష్ట్రప్రధానకార్యదర్శి కొల్లి లక్ష్మి నరసమ్మ, ఉపాధ్యక్షురాలు చెరుకూరి సామ్రాజ్యం ఉన్నారు.

# మద్యం దుకాణాల ఏర్పాటుకు నోటిఫికేషన్ విడుదల



మార్కాపురం, మేజర్‌న్యూస్: నూతన మద్యం పాలసీలో భాగంగా గీత కులాలకు సంబంధించిన మద్యం దుకాణాల నోటిఫికేషన్‌ను జారీ చేశారని మార్కాపురం ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ యం.వెంకట్ రెడ్డి తెలిపారు. మార్కాపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మార్కాపురం మున్సిపాలిటిలో గౌండ్ల కులమునకు ఒక మద్యం దుకాణం, మార్కాపురం రూరల్ మండలంలో ఈదిగ కులమునకు ఒక మద్యం దుకాణం, మొత్తం 2 మద్యం దుకాణాలకు లైసెన్సుల జారీకి కసరత్తు ప్రారంభం అయ్యిందన్నారు.ప్రకాశం జిల్లాకి సంబంధించిన వ్యక్తులు మాత్రమే ఈ మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకొనుకుటకు అర్హులని, మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలో గౌండ్ల కులముకు చెందినవారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. మార్కాపూర్ రూరల్ మండలంలో ఈదిగ కులముకు చెందినవారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాగలని తెలిపారు. ఒకే వ్యక్తి ఎన్ని దరఖాస్తులైనా పెట్టుకోవచ్చని అయితే ఒక్కో దరఖాస్తుకు రూ.2 లక్షలు చొప్పున నాన్ రిఫండబుల్ దరఖాస్తు రుసుము చెల్లించాలని వివరించారు. దరఖాస్తుదారులు తమకు సంబంధించిన సబ్ కాస్ట్ సర్టిఫికెట్‌ను సమర్పించవలెనని తెలిపారు. ఈ రెండు మద్యం దుకాణాల దరఖాస్తులు మూడు విధాలుగా సబ్మిట్ చేయవచ్చని ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ తెలిపారు. పూర్తి ఆన్‌లైన్ విధానంలో డెబిట్, క్రెడిట్ కార్డులతో పాటు నెట్ బ్యాంకింగ్ పేమెంట్ పద్ధతి ద్వారా పూర్తి చేయవచ్చన్నారు.దరఖాస్తు కోసం https://hpfsproject.com ద్వారా వివరాలు నమోదు చేయాలని,సబ్ మిషన్ తదుపరి పేమెంట్ మోడ్ వచ్చినప్పుడు బ్యాంకు కార్డ్స్ ద్వారా పని పూర్తి చేయవచ్చన్నారు.దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ప్రారంభించామని, ఫిబ్రవరి 5 సాయంత్రం ఐదు గంటల వరకు దరఖాస్తులు స్వీకరించబడునని తెలిపారు. తదుపరి జిల్లా కలెక్టర్ నేతృత్వంలో ఈ ఫిబ్రవరి 7న లాటరీ తీసి లైసెన్స్‌లు ఇస్తామని తెలిపారు.

# పారిశుద్ధ్య మెరుగుకు ప్రజలు సహకరించాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: పారిశుధ్య మెరుగుకు పట్టణ ప్రజలు సహకరించాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. సమస్య పరిష్కారంలో భాగంగా మంగళవారం 16వ వార్డులోని ఎమ్మెస్సార్ రోడ్డులో పర్యటించి ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలో అడిగి తెలుసుకున్నారు. మురికి కాలువలు పూడి పోవడం వలన నీటి ప్రవాహం ఆగిపోయి మురికి కాలువలు దోమలకు నిలయంగా మారుతున్నాయని,ప్రజల సహకారం లేనిది ఏమి సాధించలేమని, కనిగిరిలో పారిశుధ్యం ఇంకా మెరుగుపడాలంటే ప్రజల సహకారం చాలా ముఖ్యమని చైర్మన్ అన్నారు. ప్రజలు ఇళ్లలోని చెత్తను మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులకు అప్పచెప్పాలి లేదా ట్రాక్టర్ లో వేయాలి, అలా కాకుండా కాలువలలో వేయడం వలన కాలువలు పూడిపోయి నీటి ప్రవాహాలు ఆగిపోయి మురికి కూపాలుగా దోమలకు నిలయంగా మారుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పులి విజయలక్ష్మి, శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, చిలకపాటి లక్ష్మయ్య, పాలూరి ప్రతాపరెడ్డి, ప్రసన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టి.ఎస్.పురంలో మోటార్ల వైర్లు చోరీ



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని త్రిపుర సుందరి పురంలో వ్యవసాయ బోరు మోటార్ల కేబుల్ వైర్ చోరీకి గురి అయ్యింది. ఆ గ్రామానికి చెందిన సంగణ సుబ్బారెడ్డి, రమణారెడ్డి,మద్దిరాల అంకమ్మ, మరో 14 మందికి చెందిన వ్యవసాయ బోర్ల కేబుల్ వైర్ చోరీకి గురి అయ్యింది. గుర్తు తెలియని వ్యక్తులు కేబుల్ వైర్ పీకి అక్కడే వైర్ ను తగల బెట్టి అందులోని కేబుల్ వైర్ ఎత్తు కెళ్లారు. సుమారులక్ష రూపాయలు నష్టం వాటిలిందని రైతులు తెలిపారు. ఇటువంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# పంటలపై రైతులు అవగాహన కలిగి ఉండాలి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పంటలు వేసిన రైతులు తెగుళ్ల నివారణకు పంటల అధిక దిగుబడి సాధించడానికి జాగ్రత్తలు తీసుకుని పంటలపై అవగాహన కలిగి ఉండాలని కనిగిరి వ్యవసాయ సహాయ సంచాలకులు ఇ.వి.రమణ అన్నారు. మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండలంలోని రేగులచెలక, వి.బైలు గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ సిబ్బంది రైతులతో కలిసి వరి, మొక్కజొన్న, పసుపు పంటలను పరిశీలించారు. అనంతరం అధికదిగుబడికి తెగుళ్ళ నివారణకు రైతులకు ఏడీఏ పలుసూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో రైతులతో సమావేశం నిర్వహించి పంటలు వేసిన రైతులు తప్పనిసరిగా పంటనమోదు చేయించుకోవాలని అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం వ్యవసాయ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినట్లు రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ రమణ, వ్యవసాయ అధికారి బి.సంపత్ కుమార్, ఎఇఓ పి.శ్రీనివాసులు, వి.బైలు మాజీ సర్పంచ్ సారె వెంకట సుబ్బయ్య, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి




కనిగిరి, మేజర్‌న్యూస్: అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) 22వ రాష్ట్ర మహాసభలు ఫిబ్రవరి 6వ తేది నుండి 9వ తేది వరకు శ్రీకాకుళంలో జరుగుతాయని ఈ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పి.ప్రభాకర్ పిలుపునిచ్చారు. స్థానిక దర్శి చెంచయ్య భవనంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంలో విద్య, వైద్యం ప్రాథమిక హక్కుగా పొందుపరిచినప్పటికీ వాటిని అమలు చేయకుండా పాలకులు యువతను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ 22వ రాష్ట్ర మహాసభల సందర్భంగా యువతకు ఇచ్చిన హామీలు అమలు పరచాలని నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ అమలుపరిచి యువతకు నిరుద్యోగ భృతి నెలకు 3000 రూపాయలు ఇవ్వాలని ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి యువజన విధానము అమలు చేయాలని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపాలని, అమరావతిని ఫ్రీ జోన్ చేసి 26 జిల్లాల నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పన తదితర అంశాలపై చర్చలు జరుగుతాయని తెలిపారు .జిల్లా నుండి యువతి యువకులు రాష్ట్ర మహాసభలకు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం 22వ రాష్ట్ర మహాసభల గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సుబ్బారావు, పట్టణ కన్వీనర్ నజీముద్దీన్, పూర్ణ చంద్ర రాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పవన్ కళ్యాణ్, ఇఫ్రాజ్, ఎఐటియుసి నాయకులు ఖాసీం పీరా పాల్గొన్నారు.

## శివ మాలధారణ స్వాములకు భోజన వితరణ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ కామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానం నందు మాలధారణ చేసిన పలువురు శివస్వాములకు సి.ఎస్.పురం పట్టణానికి చెందిన కూటమి నాయకులు మన్నేపల్లి మహేంద్ర లక్ష్మి దంపతులు కుమార్తె మధుశ్రీ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం భోజనవితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శివస్వాములు బిక్షదాతల కుటుంబ సభ్యులను పీఠం శేషవస్త్రంతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ మాలధారణ స్వాములకు బిక్షవసతి కల్పించడం అభినందనీయమని మధుశ్రీకి జన్మదిన శుభాకాంక్షలు ఆశీస్సులు తెలిపి బిక్షదాతలకు పరమేశ్వరుడు ఆయురారోగ్యాలు అష్టఐశ్వర్యాలు కలిగించాలని కోరుకుంటున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో భోజనదాతలు, పలువురు స్వాములు, స్థానికులు పాల్గొన్నారు.

## సాల్మన్ మృతదేహానికి ఘన నివాళి



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలో దేవవరం పంచాయతీకట్టుబడివారి పాలెం ఎస్సీకాలనీలో జొన్నలగడ్డ సాల్మన్ మృతదేహాన్ని సందర్శించి ఎమ్మార్పీఎస్, మాదిగ మహానాడు, రాష్ట్ర దళిత సేన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ ఉద్యోగుల సంఘంనాయకుల సందర్శించి జొన్నలగడ్డ సాల్మన్ మృతదేహాన్నికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. సల్మాన్ సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాదిగ మహానాడు జిల్లా అధ్యక్షులు గట్టుపల్లి ప్రసాద్, ఎమ్మార్పీఎస్ దర్శి నియోజకవర్గ ఇన్చార్జ్ గూడూరి ఏగేశ్వరావు, ఎస్సీ, ఎస్టీ, బీసీ అండ్ మైనార్టీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మీట్నాల బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఒక కాడకు మూడు ఆకులు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ఒక పొగకు కాడకి మూడు ఆకులు వచ్చిన వింత సంఘటన మారెళ్లలో చోటు చేసు కుంది. ఆ గ్రామానికి చెందిన దమ్ము వెంకటేశ్వర్లు పొగాకు సాగు చేశాడు. మంగళవారం పొగకు కొట్టించాడు. ఒక చెట్టుకు ఒక కాడకు మూడు ఆకులు వచ్చాయి. పచ్చఆకు ముఠా కూలీలు ఇటువంటి ఆకు ఎన్నడూ చూడలేదని తెలిపారు.

# దొంగతనం జరిగిన ఇళ్లను పరిశీలించిన డి.ఎస్.పి



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన టంగుటూరులో దొంగతనం జరిగిన మూడు గృహాలను ఒంగోలు డి.ఎస్.పి రాయపాటి శ్రీనివాసరావు మంగళవారం పరిశీలించారు. చెల్లెమ్మ తోటలోని దివంగత బెల్లం రామయ్య గృహంలో 13 లక్షలు విలువ చేసే 19 సవర్ల బంగారం 50 వేల నగదు, రెండు లక్షల విలువ చేసే ఐదు కిలోల వెండి దొంగలు దొంగిలించుటంతో డీఎస్పీ శ్రీనివాసరావు బెల్లం రామయ్య గృహాన్ని పరిశీలించి కుటుంబ సభ్యులను అడిగి దొంగతనం గురించి వివరాలను సేకరించారు. అలాగే దామచర్ల శ్రీధర్ గృహంలో 11 లక్షల 90,000 విలువ చేసే 17 సవర్ల బంగారం 20వేల రూపాయల నగదు దొంగలు దొంగిలించడం జరిగింది. అలాగే ప్రగతి గ్రామీణ బ్యాంక్ మాజీ మేనేజర్ ప్రత్తిపాటి బ్రహ్మానందం గృహంలో 15,000 నగదు చోరీ జరగటంతో డీఎస్పీ శ్రీనివాసరావు దామచర్ల శ్రీధర్ బాబు, ప్రత్తిపాటి బ్రహ్మానందం గృహాలను క్షుణ్ణంగా పరిశీలించి కుటుంబ సభ్యులు అడిగి దొంగతనం జరిగిన విధానాన్ని అడిగి తెలుసుకున్నారు.

గత రెండు రోజులుగా దొంగతనం జరిగిన గృహాలను డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంలతో దొంగతనం జరిగిన దొంగల ఆచూకీ కనుగొనుటకు పోలీసులు అన్ని విధాల ప్రయత్నాలు చేస్తున్నారు. డి.ఎస్.పి రాయపాటి శ్రీనివాసరావు వెంట ఎస్సై వి.నాగ మల్లేశ్వరరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు సేవ కేంద్రంలో వ్యవసాయ సూచనలు



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని బేస్తవారిపేట, సోమవారిపేట రైతు సేవా కేంద్రాలలో సహాయ వ్యవసాయ సంచాలకులు (గిద్దలూరు) డి.బాలాజీ నాయక్ మాట్లాడుతూ జనుము, జీలుగ,పిల్లి పెసర వంటి పచ్చిరొట్ట పైర్లు వేసుకోవాలని, పచ్చిరొట్ట పైర్లు వేసుకోవటం వలన భూమికి 2% నత్రజని, సూపర్ ఫాస్పేట్‌ను అందిస్తుంది, జింకు, మాంగనీస్, ఇనుము, కాల్షియం వంటి సూక్ష్మధాతులను పంటకు చేకూరుస్తాయన్నారు. ఈ కేవైసీ పూర్తి చేయచ్చుకోవాలని తెలియపరచడం జరిగింది. అదేవిధంగా వ్యవసాయ శాఖకు సంబంధించి ప్రతి పథకానికి రైతు ఆధార్‌తో భూమిని అనుసంధానం చేసి యూనిక్ ఐడి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు (గిద్దలూరు) డి.బాలాజీ నాయక్, మండల వ్యవసాయాధికారి జక్కం మెర్సీ, రైతు సేవా కేంద్రం సిబ్బంది సుజాత, ప్రతాప్, రైతులు పాల్గొన్నారు.

## ఎస్ఐను సన్మానించిన టిడిపి నాయకులు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ముండ్లమూరు ఎస్ఐ వై.నాగరాజును మండల టిడిపి నాయకులు సన్మానించారు. ఎస్ఐ నాగరాజు జిల్లా ఎలక్షన్ సెల్‌లో పని చేసి ఉత్తమ ప్రతిభ కనపరిచారు. అందుకు జిల్లా ఎస్‌పి ఆర్.దామోదర్ ఎస్ఐ నాగరాజును అభినందిస్తూ అవార్డు, ప్రశంస పత్రంను సోమవారం అందచేశారు. మాజీ జడ్.పి.టి.సి వరగాని పౌల్, మాజీ మండల టిడిపి అధ్యక్షులు సోమేపల్లి శ్రీను, మాజీ సర్పంచ్‌లు ఇందూరి పిచ్చి రెడ్డి, చావా బ్రాహ్మయ్య, టిడిపి నాయకులు సన్మానించారు. అనంతరం ఎస్ఐ చేత కేక్ కట్ చేయించి సన్మానించారు.పోలీస్ సిబ్బంది ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు.



## మంత్రి స్వామిని కలసిన మండల నేతలు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: రాజధాని అమరావతిలోని సెక్రటేరియట్‌లో రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖా మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామిని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో యర్రగొండ పాలెం ఇంచార్జి యనుముల నాగేశ్వరరావు, పెద్దారవీడు మండల పార్టీ అధ్యక్షులు బొచ్చు కోటిరెడ్డి దోర్నాల మండల పార్టీ అధ్యక్షులు సూరవరం గండి వీరారెడ్డి శాలువాతో సత్కరించడం జరిగింది. వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని అని మార్కాపురం జిల్లాను ప్రకటించిన నిర్ణయం నెరవేరుతుందని తెలియజేయడం జరిగింది అన్నారు. అలాగే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ త్వరగా పూర్తి చేయాలని తెలియజేశామని చెప్పారు.

## నల్లగుంట్ల, కొర్రప్రోలు గ్రామాలలో 'పొలం పిలుస్తుంది'

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని నల్లగుంట్ల, కొర్రప్రోలు గ్రామాలలో వ్యవసాయశాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ గ్రామాలలో సాగు చేసిన మినుము, జొన్న పంటలను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రబీ కాలంలో సాగు చేసిన పంటలను ఈ-పంట నమోదు చేసుకొని, ఈకేవైసి తప్పనిసరిగా చేపించు కోవాలని, అలాగే ప్రతి రైతుకు ఫార్మర్ రిజిస్ట్రీ అప్ ద్వారా గుర్తింపు కార్డులను గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా పొలం ఉన్న ప్రతి రైతుకు గుర్తింపు కార్డులను ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిన పిదప గ్రామంలోని రైతులకు మంజూరు చేయడం జరుగుతుంది. ఈ గుర్తింపు కార్డు ఉన్న రైతులకు మాత్రమే వ్యవసాయ శాఖ ద్వారా అమలువుతున్న పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, ఇన్పుట్ సబ్సిడీ, పంటలభీమా పథకం, ఈ-పంట నమోదు పథకాలు వర్తిస్తాయని తెలియజేశారు.

## సమన్వయంతో పనిచేయడం వల్లనే అభివృద్ధి



కర్లపాలెం, మేజర్ న్యూస్: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయడం వల్ల గ్రామం అభివృద్ధి చెందుతుందని ఎంపీడీఓ అద్దూరి శ్రీనివాసరావు అన్నారు.న్యూఢిల్లీలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో బాపట్ల జిల్లా నుంచి విశిష్ట అతిథిగా పాల్గొని వచ్చిన కర్లపాలెం మండలం ఎట్రావారిపాలెం గ్రామ సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మి శ్రీనివాసరెడ్డి దంపతులను సచివాలయంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ వెంకటలక్ష్మి దంపతులను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అద్దూరి శ్రీనివాసరావు,ఈ ఓ పి ఆర్ డి బనంపూడి శ్రీనివాసరావు, జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు చీరాల పద్మావతి సత్యనారాయణరెడ్డి ,కార్యదర్శి మురళీకృష్ణారెడ్డి,సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు

## బూదవాడ, పులికొండ గ్రామాలలో పొలం పిలుస్తోంది



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలో బూదవాడ మరియు పులికొండ గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ననుసరించి వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం జరిపినట్లు చీమకుర్తి మండల వ్యవసాయాధికారి డి. వి. భాస్కర్ తెలిపారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి ప్రతి మంగళ, బుధవారాలలో రోజుకు రెండు గ్రామాలు చొప్పున పొలం పిలుస్తోంది కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యయసాయ విస్తరణ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## చిట్యాల వెలుగొండ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ స్టడీ మెటీరియల్ పంపిణీ



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెదగొల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ చిట్యాల వెలుగొండారెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ చిట్యాల విజయ భాస్కర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ సొంత మండల విద్యార్థులకు తోడ్పడటం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. అలానే ప్రతీ పాఠశాలలో పరీక్ష ఫలితాలలో మొదటి ర్యాంక్ సాధించిన విద్యార్థికి ఐదువేల రూపాయల నగదు, రెండవ ర్యాంక్ సాధించిన విద్యార్థికి మూడు వేల రూపాయల నగదు బహుమతిని ప్రకటించారు. అలానే మండలంలో టాప్ ర్యాంక్ విద్యార్థికి అలాగే తల్లి తండ్రులు లేని విద్యార్థులకు ఇంట ర్మీడియట్ ఫీజు ట్రస్ట్ తరుపున చెల్లిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు భవనం కృష్ణారెడ్డి, మధురెడ్డి, ఎంపిటిసిలు నారాయణ స్వామీ గురుప్రసాద్, నాగర్జునరెడ్డి, ఏరువా వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలు నివారణకు డ్రమ్స్ ఏర్పాటు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: అద్దంకి దర్శి రోడ్డులో తరుచు ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదాలు నివారణకు ఎస్ఐ వై.నాగరాజు డ్రమ్స్ ఏర్పాటు చేయించారు. ముండ్లమూరు సమీపంలోని చిలకలేరు వాగు సమీపంలో, పోలవరం సమీపంలో ప్రమాదాలు నివారణకు ఎస్ఐ డ్రమ్స్ ఏర్పాటు చేయించారు. అదే విధంగా వాగులు, చాప్టలు కనపడే విధముగా రేడియం స్టికర్‌లు అంటించారు. శంకరాపురం వద్ద నుండి దర్శి వరకు రోడ్డుకు ఇరు వైపుల గల చిల్ల చెట్లను జె.సి.బితో తొలగించారు.



## ఉత్తమ ఎంపిడిఓ అవార్డు పొందిన నాసర్ రెడ్డి



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లాఅధికారుల చేతుల మీదుగా ఉత్తమ ఎంపిడిఓ గా అవార్డును నాసర్‌రెడ్డి అందుకున్నారు. జిల్లాలో నలుగురు ఎంపిడీఓ లకు అవార్డు రాగా అందులో దోర్నాల ఎంపీడీఓ ఎం.నాసర్ రెడ్డి ఉండటం అభినందనీయమంటూ పలువురు టిడిపి మైనార్టీనాయకులు ఎస్కే మం జూరు, జనసేన నాయకులు గుర్రాల ప్రసాదు అభినందనలు తెలిపారు.

## ఖాదర్‌వలికి కృష్ణ కిషోర్‌రెడ్డి ఘన నివాళి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని కోటగడ్డ వీధిలో స్వర్గస్తులైన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పసుపు లేటి ఖాదర్‌వలి భౌతిక కాయా నికి పూలమాలవేసి ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్‌రెడ్డి నివాళులర్పించారు.